VISALAANDHRA VIJAYAWADA Phone No 276

4 పేజీలు ఒక అణా రిజిష్టరు నెం A 193

విశాలాంధ్ర

సంపుటి 5 ★ విజయవాడ సోమవారం ఆగస్టు 13, 1956 ★ సంచిక 120

రష్యా - జపాన్ శాంతి సంధి

టోకియో, ఆగస్టు 12

సరిహద్దుల నిర్ణయాలతో సహా శాంతిసంధిని ఒప్పుకొనే దీ లేదనీ లేపటిలోపల చెప్పవలసిందనీ, ఒప్పుకొనని పక్షంలో శాంతి సంధి చర్చలు ఆపివేస్తానని నేడు సోవియట్ విదేశాంగ మంత్రి షెపిలోవ్ జపాన్ విదేశాంగమంత్రి షిగెమిట్సుకు తెలిపారు

సహాయపు విషయమై జపాను పేచీ పెడుతూందని వార్త లందినవి

జామ్‌నగర్‌లో తెల్లటోపీలపై విద్యార్థులదాడి

జామ్‌నగర్, ఆగస్టు 12

జామ్‌నగర్‌లో సహకారులకు తోడుగా ఆందోళన చేసున్న విద్యార్థులు తెల్లటోపీ పై దాడిని ప్రారంభించారు

తెల్లటోపీ పెట్టుకొని వెళ్ళేవారి తలలమీదనుండి వారి టోపీ లను బలవంతంగా లాగివేస్తున్నారు

అహమ్మదాబాద్ మేయరు డిప్యూటీ మేయర్ల రాజీనామా

శనివారంనాడు అహమ్మదాబాద్‌లో మళ్లీతొమ్మిదిసార్లు కాల్పులు; బరోడా, సూరత్‌ప్రాంతాల్లోప్రదర్శనలు

బాష్పవాయువు ప్రయోగానికి అహమ్మదాబాద్ గృహిణుల తీవ్రనిరసన

అహమ్మదాబాద్, ఆగస్టు 11

బొంబాయి ద్విభాషారాష్ట్ర నిర్ణయంపట్ల నిరసన తెలియజేస్తూ అహమ్మదాబాద్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్లు, బొంబాయి అసెంబ్లీ సభ్యుడు ఒకరు తమ పదవులకు రాజీనామాలు ఇచ్చారు ద్విభాషారాష్ట్ర వ్యతిరేక ఉద్యమంలో ఇంతవరకు మొత్తం 18 మంది పోలీసు తుపాకులకు బలిఅయిపోయినట్లు వార్తలు అందాయి

అహమ్మదాబాద్ మేయర్ శ్రీ విక్రమభాయ్ చిమన్‌లాల్, డిప్యూటీ మేయర్ శ్రీ చంద్రకాంతగాంధి తమ పదవులకు రాజీనామాలు ఇస్తున్నట్లు కమిషనర్‌కు తెలియజేశారు

అహమ్మదాబాద్ మ్యునిసిపలు సంఘం అధ్యక్షుడు, కాంగ్రెస సభ్యుడూ అయిన శ్రీ కైలాస్‌నాథ్ కల్లభదాస్ కూడ ముఖ్యమంత్రికి రాజీనామా పత్రం పంపించారు

అహమ్మదాబాద్ కార్పొరేషన్‌లో మరో యిద్దరు సభ్యులుకూడ తమ పదవులకు రాజీనామా ఇస్తున్నామని ప్రకటించారు

ఉత్తర గుజరాత్ ప్రాంతంలో ప్రదర్శనలు రైలు పట్టాలు పీకివేస్తున్నారని, నడిచే రైలుబళ్ళపై రాళ్ళు విసురుతున్నారని ఈ నేటి వార్తలు అందాయి బొంబాయి, సబర్‌కాంత్, బరోడాల నుండి అహమ్మదాబాద్, తదితర స్టేషన్లకు పశ్చిమ రైల్వేపోలీసు బలగాలను పంపించారు

నాడియాడ్‌లో కాల్పులు

ఇక్కడికి 25 మైళ్ళదూరంలోవున్న నాడియాడ్‌లో పోలీసులు కాల్పులు సాగించారు కాల్పులలో ఒకరు చనిపోయారు అనుసరికి గాయాలు తగిలాయి. అక్కడ కర్ఫ్యూ అమలు పరచబడింది పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు ఉపమంత్రి శ్రీ బాబూభాయిపటేల్ గృహంపై ప్రజాసమూహం దాడిచేశారని పోలీసుల కథనం

బరోడాలో అకస్మాత్తుగా కర్ఫ్యూ అమలుజరిపారు మధ్యాహ్నంఅయిదు వేలకుపైగా కర్ఫ్యూను ధిక్కరించారు పోలీసుగేటును చుట్టుముట్టి, రాళ్ళు విసిరారు పోలీసులు లాఠీఛార్జీచేశారు గాలిలోకి కరుపాకులు పేల్చారు

మెహసానాలో పోలీసులలాఠీ ఛార్జీచేసినందువల్ల ముగ్గురు గాయపడ్డారు

అహమ్మదాబాద్‌లో నేటి ఉదయం పదిన్నర టపుప్పుడు పోలీసులపై రాళ్లు విసిరబడ్డాయి. మధ్యాహ్నం మళ్ళీ పోలీసులు మదనగోపాల్ హవేలీవద్ద కాల్పులు సాగించారు మహువా, జమాల్‌పూర్ ప్రాంతాలలో అల్లర్లు జరిగినట్లు వార్తలు అందాయి ఒకరు పురపాలక సంఘపు ప్రాథమిక పాఠశాలలపై దాడిచేసి, నిప్పు పెట్టబోగా పోలీసులు అంతలోనే అక్కడికి వచ్చారు

ధాల్‌పోల్‌లో కాల్పులు

ధాల్‌పోల్‌లో నేటి పాయంకాలం రెండు గంటలప్పుడు హోంగార్డులు గుంపును చెదరగొట్టడానికై కాల్పులు సాగించారు భూధిలూలో పోలీసులపై బల్వలు, రాళ్ళు ప్రయోగించారు ఈ సంఘటనలలో పోలీసులు గాయపడ్డారు

ఈనేటి అహమ్మదాబాద్‌లో నూరు ప్రదేశాల్లో తొమ్మిదిసార్లు పోలీసులు ప్రజలపై తుపాకులు కాల్చారు తత్ఫలితంగా గాయపడిన 15 మందిని ఆసుపత్రులలో చేర్చారు

గతకాలపుగోలు ఘర్షణలలోనూ మొత్తం 49 మంది పోలీసులు గాయపడ్డారని అధికారులు తెలుపుతున్నారు కాంగ్రెస్ భవనం వద్ద ఒక రాయి తగలడంతో ఒక పోలీసువాని ఎడమ కన్ను పోయింది కర్ఫ్యూ ఉత్తర్వులు ధిక్కరించినందుకు గాను యిప్పటివరకూ 600 మందిని అరెస్టు చేశారు

గుంపులుగుంపులుగా చేరుతున్న జనసమూహాన్ని చెదరగొట్టే చేయతో మాటిమాటికీ బాష్పవాయువును ప్రయోగించి తమకు యిబ్బందిని కలుగజేస్తున్నందుకు శాహిపూర్‌లోని 15 మంది గృహిణులు పోలీసులను తిట్టుతూంటూ కర్ఫ్యూఉత్తర్వులను ధిక్కరించి పోలీసుస్టేషనుకు ఫిర్యాదు చేయడానికి నేటి సాయంత్రం బయలు దేరారు వీరు రెండురోజులుగా తమ కండ్లవెంట అశ్రువులుగా నీళ్ళు కారుతున్నాయనీ, బాష్పవాయువుప్రయోగాన్ని మానివేయాలని పోలీసు అధికారులకు వారు చెప్పదలచారు వారు రోడ్డుచివరికి వెళ్ళారో లేదో మళ్ళీ పోలీసులు బాష్పవాయువును ప్రయోగించడంతో ఆ గృహిణులు వెనక్కి పారిపోవలసి వచ్చింది

బాష్పవాయువును ప్రయోగించి తమ కండ్లను పోగొట్టవద్దని చెప్పేందుకే ఆరేడువారం మరోచోటనుమూడు రెండువందలమంది మహిళలు పోలీసు స్టేషనుకు బయలుదేరారు కాని అక్కడకూడా పోలీసులు బాష్పవాయువును ప్రయోగించి వారిని చెదరగొట్టారు

లాఖాపోలు ప్రాంతంలో ఇలాగే మూడువందలమంది స్త్రీలు రాయబారం వెళ్ళడానికి ప్రయత్నించగా లాఠీఛార్జీ ఉండవచ్చునని చెప్పి కొందరు పెద్దలు వారిని నివారించారు

బరోడాలో విద్యార్థుల ప్రదర్శనాలు

శనివారం ఉదయం 11 గంటలనుండి

(మిగతా 4 వ పేజీలో)

సూయజ్ సమస్యపై లండన్ సమావేశం

యుగోస్లావియాకు ఆహ్వానంరాకపోవడం ఆశ్చర్యకరమని టిటో ప్రకటన

బెల్గ్రేడ్, ఆగస్టు 11

సూయజ్ కాలువ సమస్యమీద లండన్‌లో జరపదలచిన సభకు యుగోస్లావియాను పిలువక పోవడం చాల ఆశ్చర్యకరమని నేడు యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో అన్నారు

ఆయన తమ ప్రకటనలో ఇల్లా తెలిపారు

"యుగోస్లావియాను పిలవకపోవడం పొరపాటుగా జరిగిందికాదు సూయజ్ కాలువ సమస్యతో సంబంధం వున్న మరికొన్ని దేశాలవలెనూ మా పిలవలేదు వీటినిచూస్తే ఈ సమావేశం ఉద్దేశాలూ, వూహలూ అనుమానాస్పదంగా వున్నాయి దీనివలన కలుగగల ఫలితంమీదే అనుమానాస్పదమే ఈజిప్టును దెబ్బతీస్తూ, ఆర్థిక నిర్బంధాలు ప్రయోగించిన వారే, ఈ సమావేశాన్ని తమంతకాముగా ఆహ్వానించడంలో తొందరపడుతున్నారు

అంతర్జాతీయ ఉద్రిక్తత మన్న నిజానికున్న సమయంలో ఈ సమస్య వచ్చి అంతర్జాతీయ వాతావరణంలో మార్పుల్ని తెచ్చింది

ఇది సమావేశాన్ని పిలవక్కన్న దేశాల సమస్య మాత్రమేకాదు ఇది ప్రపంచ సమస్య

ఇప్పుడు తీసుకొన్న విధానం బహుశా రాజ్యసమితి మనుగడకే పెద్దదెబ్బ

తన భూభాగంలోవున్న జాతీయీకరణకు స్వతంత్రరాజ్యం తనకెవరూ సాటిరారని సూయజ్ కాలువ కంపెనీ ఈజిప్టు దేశపు ఈజిప్టు చట్టాలకూ, అధికారానికీలోబడి వుండేదిన్నీ

సూయెజ్ కాలువ సరిగ్గా వుపయోగపడేటట్లు జాగ్రత్త తీసుకోవడమూ, కాలువను రక్షించే పూచీ, నిర్వహించవలసిన బాధ్యతా ఈజిప్టుదే

"కాలువను స్వేచ్ఛ, ముఖ్యంగా సూయజ్‌లో అన్ని దేశాల నౌకల రాకపోకలకు స్వేచ్ఛ వుండాలనేది ప్రపంచం అందరికీ అవసరం అయితే అంత ప్రధానమైన కాలువ తనదేశంలోంచి వెళ్ళేటప్పుడు, తన మీద వుండే అంతర్జాతీయ బాధ్యతలను ఏ దేశమూ నిర్లక్ష్యము చేయదు

ఈజిప్టు అలాంటి బాధ్యతలను నిర్వహించదనడం పొరపాటు

ఈ సమావేశాన్ని ఏర్పాటుచేసిన పద్ధతీ, బలప్రయోగంచేస్తామన్న బెదిరింపులూ మూలంగా ఈజిప్టుకూ, ఇతర దేశాలకూ ఈ సమావేశం మీద నమ్మకం లేకుండా పోతూంది

అంతర్జాతీయ సమావేశం అన్నది కాలువలో అన్నిదేశాల నౌకలూ ప్రయాణం చేసేటందుకు స్వేచ్ఛ ఇవ్వడం గురించి చర్చించేటందుకు అటువంటి సమావేశంలో ఈజిప్టు సర్వస్వతంత్ర సమాన హోదాతో పాల్గొనాలి అంతేగాని దెబ్బలూ, బెదిరింపులూ, నిర్బంధాలూ నెత్తిన వుండడం పనికిరాదు

సూయెజ్‌ను జాతీయంచేయడంలో ఈజిప్టుకు గల హక్కును ప్రశ్నించే అధికారం ఎవరికీలేదు"

హంగరీ అసమ్మతి

వియన్నా, ఆగస్టు 11

లండన్‌లో జరిగే సూయెజ్ సభకు హంగరీని పిలవ కపోవడం పట్టిగా అసమ్మతి తెలుపుతూ హంగరీ విదేశాంగశాఖ బ్రిటిష్, ఫ్రెంచి, అమెరికా ప్రభుత్వ రాయబార కార్యాలయాలకు తెలియచేసింది

కమ్యూనిస్టు అనంతర హంగరీ ప్రభుత్వం, యుగోస్లావియా, పోలండ్ మాత్రమే ఈ సమావేశానికి పిలవబడ్డాయనీ, అందుచేత అంతర్జాతీయ సమావేశం అన్నది కాలువలో అన్నిదేశాల నౌకలూ ప్రయాణం చేసేటందుకు స్వేచ్ఛ ఇవ్వడం గురించి చర్చించేటందుకు అటువంటి సమావేశంలో ఈజిప్టు సర్వస్వతంత్ర సమాన హోదాతో పాల్గొనాలి అంతేగాని దెబ్బలూ, నిర్బంధాలూ నెత్తిన వుండడం పనికిరాదు

సూయెజ్‌ను జాతీయంచేయడంలో ఈజిప్టుకు గల హక్కును ప్రశ్నించే అధికారం ఎవరికీలేదు"

(మిగతా 4 వ పేజీలో)

అహమ్మదాబాద్‌కు గోపాలన్, కామత్‌ల ఆగమనం

అహమ్మదాబాద్, ఆగస్టు 11

కమ్యూనిస్టు పార్లమెంటరీ పార్టీ నాయకుడు శ్రీ ఎ కె గోపాలన్, ప్రజాసోషలిస్టు పార్లమెంటు సభ్యుడు శ్రీ హెచ్ వి కామత్, కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యుడు శ్రీ గోవిందన్ నాయర్ ఇక్కడపరిస్థితులను స్వయంగా పరిశీలించేందుకు గాను నేడిక్కడికి వచ్చారు

కైవ్వేస్టేషన్‌లో వారికి కొంతమంది ప్రదర్శకులు "మాకు ప్రత్యేకంగా "మహా గుజరాత్ రాష్ట్రం కావాలనే" నినాదాలతో స్వాగతమిచ్చారు

వీరికి కర్ఫ్యూ పాసులు యివ్వడానికి అహమ్మదాబాద్ జిల్లా మేజస్ట్రేటు నిరాకరించారని స్థానిక కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి ఒకరు తెలియజేశారు స్థానికాధికారులు అనుమతిస్తున్న రాష్ట్ర పక్షపాత వైఖరిని ఎడతెగకుండా చేయవలసిందని ప్రధాని నెహ్రూకూ తాము టెలిగ్రాము యిచ్చినట్లు ఆయన తెలిపారు

భూమి శిస్తుపై సర్చార్జీ పెంచే ప్రతిపాదన

***

ప్రస్తుతానికి వాయిదా వెయ్యాలని ఐక్య కాంగ్రెసు శాసనసభ పార్టీ నిర్ణయం

(విశాలాంధ్ర విలేఖరి)

కర్నూలు, ఆగస్టు 12

భూమిశిస్తుపై సర్చార్జీని పెంచే బిల్లును ప్రస్తుతానికి వాయిదా వెయ్యాలని ఐక్యకాంగ్రెస్ శాసనసభ పార్టీ తీర్మానించింది

ఐక్య కాంగ్రెస్ శాసనసభ పార్టీ సమావేశంగతరాత్రి జరిగింది అందులో భూమి శిస్తుపై సర్చార్జీని పెంచివేయాలనే ప్రభుత్వ ప్రతిపాదనను పలువురు సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు అందుచేత ప్రస్తుతానికి ప్రతిపాదనను వాయిదా వెయ్యాలని నిశ్చయించారు

దీనిదృష్ట్యా ఈ బిల్లు ప్రస్తుత శాసన సభ సమావేశంలో రాకపోతేచ్చునని తెలుస్తున్నది

నీటి తీరువాను కాల్వపరంగను పెంచడానికీ, భూమిశిస్తు ప్రమాణీకరించడానికీ ఉద్దేశించిన బిల్లులను ఆమోదించారు

నీటి తీరువా బిల్లును ఏటికాలువలు, బావులు మున్నగు అనిశ్చిత జలధారాలపన పర్తింపజేయడం వెట్టా భూములకు మాత్రమే అన్వయింపజేస్తారట

అహమ్మదాబాద్‌లో కర్ఫ్యూ సడలింపు

తల్లోల ప్రాంతాల్లో గోపాలన్ ప్రభృతుల పర్యటన

అహమ్మదాబాద్, ఆగస్టు 12

నేడు అహమ్మదాబాద్‌లోని రాయపూర్, దరియాఖాన్ ప్రాంతాల్లో మధ్యాహ్నం సమయానికి అక్కడక్కడ కొట్లాటి సంఘటనలు జరిగినట్లు వివిధ పోలీసుస్టేషన్లకు అందిన వార్తలను బట్టి తెలుస్తోంది

గస్తీ తిరుగుతున్న పోలీసులపై ప్రజలు అక్కడక్కడ రాళ్ళు విసిరినట్లు అధికారులు తెలుపుతున్నారు

గత 10 గంటలనుండి ఏకధాటిగా అమలు జరిగిన కర్ఫ్యూ ఉత్తర్వులను నేడుమధ్యాహ్నం 3 గంటలనుండి సడలించడం

(మిగతా 4 వ పేజీలో)

తెలంగాణా రక్షణలపై గవర్నర్‌కు అంతిమ నిర్ణయాధికారం

ఒడంబడికలోని అంశంపై ఆంధ్ర శాసనసభలో శ్రీ పిల్లలమర్రి వివర్శ

(విశాలాంధ్ర విలేఖరి)

కర్నూలు, ఆగస్టు 11

తెలంగాణ ప్రాంతీయ సంఘానికీ, ఆంధ్రప్రదేశ్ శాసనసభకు అభిప్రాయభేదం వచ్చినప్పుడు గవర్నర్‌కి అంతిమ నిర్ణయాధికారం వుండాలనే ప్రతిపాదనను నేడు ఆంధ్ర శాసనసభలో కమ్యూనిస్టుపార్టీ ఉప నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు తీవ్రంగా విమర్శించారు

గవర్నర్ ప్రసంగంపై నేడు చర్చ కొనసాగిన సందర్భంలో శ్రీ పిల్లలమర్రి మాట్లాడుతూ పైవిమర్శ చేశారు.

తొలుత శ్రీ బ్రహ్మయ్యగారు (కాం) మాట్లాడుతూ, శాసనసభ్యుల సూచనలను ప్రభుత్వం పాటించడం లేదన్నారు గుంటూరు, విజయవాడ మునిసిపాలిటీలను ఏరోజు రద్దుచేసేందన్నారు ప్రభుత్వం రద్దుచేసేందన్నారు రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీలలోనూ లోపాలున్నాయని, కానుకూడా కొన్నింటిని ప్రభుత్వదృష్టికి తెచ్చామని, అయినా ప్రభుత్వం చర్యతీసుకోక, ఈరెండింటిని మాత్రమే రద్దు చేసిందని అన్నారు ఇది స్థానిక స్వపరిపాలనకు దెబ్బ అని అన్నారు

కరవుకు గురైనప్రాంతాలలో చౌక డిపోలను అవసరం లేకుండా ఏర్పాటు చేయాలన్నారు పేదలపై అత్యాచారాన్ని మినహాయించాలని సూచించారు

శ్రీ పి సూర్యనారాయణ (నేమనల్లి) మాట్లాడుతూ, శ్రీకాకుళం జిల్లాలో కష్టజీవి జాతీయపు దని ప్రభుత్వం కష్టజీవి చికిత్సకై అక్కడికి ఆసుపత్రిని పెట్టాలని అన్నారు

శ్రీ మహబూబ్ అలీఖాన్ (కాం) ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణంలోగానీ పరీక్షలో ఇంగ్లీషు ఉత్తీర్ణతకు కనీస కాలాన్ని 40 నుంచి తగ్గించాలన్నారు ఇంగ్లీషులో ఇంత ఎక్కువ శాతం వుండటంవల్ల చాలమంది తప్పుతున్నారన్నారు

శ్రీ కాశాని వెంకటరత్నం (కాం) గారు మాట్లాడుతూ, బుడమేరువరదల వల్ల కృష్ణాజిల్లాలోని రెండు కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందన్నారు అందుచేత బుడమేరు సమగ్రపథకాన్ని తక్షణం అమలు జరపాలన్నారు

జిల్లాబోర్డు సలహా సంఘాలను తొలగించి, కనీసం పంచాయితీబోర్డుల ద్వారానైనా పరోక్షపు ఎన్నికలు జరపించాలన్నారు

శ్రీ లింగం (కాం) హరిజనులకు కృషిభూమి కల్పించడానికై కోటి రూపాయలు కేటాయించాలన్నారు

శ్రీ బి సుబ్బారెడ్డి (సమసమాజవాది) కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలో చేసిన వాగ్దానాలను చూస్తే పొగిరిందని ఎంత స్వల్పమో తేలుతుందన్నారు మంత్రులు ఎన్నో గ్రామాలకు వెడుతున్నప్పటికీ, అక్కడి సమస్యలు పరిష్కారం మాత్రం కావడం లేదన్నారు

భూమి సంస్కరణలను కంటూనే ప్రజలకు పెట్టబలసిన అవసరాన్ని గురించి కూడా ఆయన హెచ్చరించారు

శ్రీ కొల్లిపర రమణయ్యగారు (కాం) గారు మాట్లాడుతూ, విజయవాడనుంచి గుడివాడవరకు మిక్సెడ్ రైల్వేలైను వేస్తున్నట్లు తెలిసిందని, ఈలైనును బందరువరకు పొడిగించాలని అన్నారు

బందరు ఇప్పుడు ప్రధానమైన రేవుగా అభివృద్ధి చెందుతున్నదనీ కృష్ణాజిల్లాలోని ధాన్యం మలబారుకు ఎగుమతిఅవుతూంటే, మిక్సెడ్ లైను వల్ల తప్పక సాధ్యంకాదు మీటర్‌గేజ్ లైను మాత్రమేవుంటే ధాన్యంరవాణా చాలకష్టమని, మధ్యలో రైళ్లుమారటం అవస్థగావుందని పత్రికలంటున్నాయి అందుచేత, మిక్సెడ్ లైను బందరు వరకూ వేయాలి

బందరులో ఆస్పత్రికి భవనాలు కట్టించాలనికూడా ఆయన కోరారు

(మిగతా 4 వ పేజీలో)

సూయజ్ సమావేశంపై రష్యా సూచనలకుబ్రిటన్ నిరాకరణ: కారణాలు తెలుపుతూ రష్యాకు జవాబు

లండన్, ఆగస్టు 11

సూయజ్ సమావేశం విషయమై సోవియట్ యిచ్చిన సూచనలను నిరాకరిస్తూ బ్రిటిష్ ప్రభుత్వం నేడు జవాబు పంపించింది

సూయజ్ కాలువపై అంతర్జాతీయ అభిప్రాయాన్ని తిరిగి తెలుసుకోవడం గురించి 24 దేశాలతో ఒక సమావేశం జరపాలని పశ్చిమరాజ్యాలు నిర్ణయించి, దానికి సోవియటును కూడా ఆహ్వానించినవిషయం పాఠకులకు తెలిసినదే ఈ సమావేశాన్ని ఈనెల 16 వ తేదీన లండన్‌లో జరపాలనుకున్నారు సోవియట్ ఈ ఆహ్వానానికి అంగీకరిస్తూనే, చైనా, యుగోస్లావియా, అరబ్బుదేశాలతోసహా మరొక 22 దేశాలనుకూడా ఈ సమావేశానికి పిలవాలనీ, సమావేశాన్ని ఈ నెలఖరుకు వాయిదా వేయాలనీ సూచించింది

ఈ సూచనలకు బ్రిటిష్ ప్రభుత్వం ఎందుకు అంగీకరించ జాలదో వివరిస్తూ సోవియట్ ప్రభుత్వానికి జవాబు పంపామని బ్రిటిషు విదేశాంగశాఖ అధికారి నేడు ప్రకటించారు

అయితే సూయజ్ సమావేశానికి సోవియట్ ప్రతినిధి వస్తాడనే సోవియట్ ప్రకటనవల్ల స్పష్టమవుతున్నదని అతనన్నాడు

తను డల్లెస్‌కి ఆయన వివరించారని తెలుస్తూంది.

శ్రీ మెహతా డల్లెస్‌తో అరగంటపైగా మాట్లాడారు ఈ వారంలో ఆయన డిల్లెస్‌కు కలుసుకోవడం ఇది మూడోసారి ఈజిప్టు స్వాతంత్ర్యానికీ, కుర్యాదకూ భంగంకాని విధంగా సూయెజ్ కాలువలో నౌకల రాకపోకలు స్వేచ్ఛకు లిగించాలనికోరుతున్నామంతర్జాతీయాధికారం వుండాలనూ పాశ్చాత్యరాజ్యాలు చేసిన ప్రకటనకు ఇదియూ సమ్మతించనదని ఆయన తెలిపారట

ఈక్లిష్ట సమస్యను శాంతియుతంగా పరిష్కరించడంలో అమెరికా తోడ్పడాలని కూడా శ్రీ మెహతా చెప్పారట

కృష్ణ మీనన్‌తో నాజర్ చర్చలు

కైరో, ఆగస్టు 11

రేపు భారత ప్రభుత్వమంత్రి శ్రీ వి కె కృష్ణమీనన్‌తో ఈజిప్టు అధ్యక్షుడు సంప్రదిస్తాడు సంప్రదింపుల అనంతరం పత్రికా విలేఖరుల సభలో ప్రసంగిస్తాడు దీనికి అనుకూలంగా వుండేటందుకై ఆయన పత్రికా విలేఖరుల సభ అయిదు గంటలకాలం వాయిదా వేశారు ఇండియా కాలమానం ప్రకారం 12 వ తేదీ రాత్రి 8 30 గంటలకు నాజరు పత్రికా విలేఖరుల సభలో ప్రసంగిస్తాడు

ఈజిప్టు విదేశ వ్యవహారాలలో 'ఎయిడిటాను' సంబంధం పెట్టబోతాడనికి నాజరు తీవ్రప్రతిఘటనను తెలుపుకున్నారనీ, సూయెజ్ సమస్యపై లండన్‌లో సమావేశం జరపబోవడం బయటివారు కలగచేసుకోవడంగానే భావించాలనీ నాజరు ఖండితంగా చెప్పారని భావిస్తున్నారు

సూయెజ్ కాలువను అంతర్జాతీయం

పాతావరణం

14 వ తేదీ ఉదయం వరకూ సూచన

శ్రీకాకుళం, విశాఖ, ఉభయ గోదావరులు, కృష్ణాజిల్లాలలో అక్కడక్కడ ఒకటి రెండు చోట్లనూ కర్నూలు కడప జిల్లాలు మినహా మిగతా ప్రాంతంలో తేలికపాటి వర్షాలు ఎక్కువ కావచ్చు

కృష్ణవరదలు తగ్గుముఖం

విజయవాడ, ఆగస్టు 13

నేడు విజయవాడ అవుట్ మూడ కృష్ణవరద 18 2 అడుగులుండి నిన్న 19 1 అడుగులవరకూ పెరిగిన వరద నేడు తగ్గుముఖంపట్టింది గడచినవారం లోపున కృష్ణానదిలోకి నీటిదాన్లిపడే ప్రాంతాలలో వర్షాలు తగ్గినట్లు వార్తలు లేవు కనుక ఇంక వరద క్రమంగా తగ్గిపోతుంది తెలుస్తున్నది

దేశాలపై ప్రతిపాదనతోపాటు అంతర్జాతీయ ప్రాముఖ్యతగల ఇతర కాలువలనుకూడా అంతర్జాతీయాధికారం క్రిందకు వుంచాలనే ప్రతిపాదనకు మద్దతు చూస్తామనీ, అటువంటి మార్పులకు ఈజిప్టు ఆహ్వానిస్తే సమావేశం సమావేశ హోదాతో రాకపోతే ఆయన సమ్మతిస్తారని తెలుస్తూంది

1956 ఆగస్టు 13 సోమవారం
దుర్ముఖినామ సంవత్సర
శ్రావణ శుద్ధ
అష్టమి ప. 2-59
విశాఖ రా. 8-56

విశాలాంధ్ర

సోమవారం 13 8-56

ద్వంద్వ పరిపాలన?

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణా ప్రాంతానికి యివ్వనున్న ప్రత్యేకరక్షణలను గురించిన వివరాలను తెలిపే ఆంధ్ర తెలంగాణా ఒప్పందం పాఠాన్ని పార్లమెంటులోనూ, అసెంబ్లీలోను ఒకేసారి ప్రభుత్వం ప్రకటించింది

నైజాంనవాబు పరిపాలన క్రింద తెలంగాణా ప్రాంతం విద్యా వైద్యారోగ్యాలలోనూ, వ్యవసాయోత్పత్తి వగైరా ఆర్థికవనరులలోనూ వెనుకబడి వుంది. అందుచేత విశాలాంధ్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత తెలంగాణా అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహించడానికి అందుకవసరమైన హామీలను రక్షణలను యివ్వడానికి అందరం సంసిద్ధతను తెలియజేశాము

అలాగే ఉర్దూభాష మాతృభాషగా కలవారికి విద్యాబోధన సౌకర్యాలు కలుగజేయడానికి అల్పసంఖ్యాకులకు తగు రక్షణలు యివ్వడానికికూడ అంగీకరించాము. ఉద్యోగుల నియామకంలోకూడ తెలంగాణాకు న్యాయమైన నిష్పత్తి యివ్వడానికి సంసిద్ధతను తెలిపాము

కాని ప్రభుత్వం ప్రకటించిన ఒప్పందంలో ప్రజాస్వామ్య పరిపాలనను కుంటుపరచే అవభ్రంశాలు వున్నాయి అంతిమ నిర్ణయాధికారాన్ని గవర్నరుకు యివ్వడంద్వారా ఒకవిధమైన ద్వంద్వపరిపాలనకు ప్రాతిపదికను ఏర్పరచి సట్లయింది అందుచేత ఆంధ్ర - తెలంగాణా ఒప్పందం వివరాలను జాగ్రత్తగా పరిశీలించవలసివుంది.

ప్రభుత్వోద్యోగుల నియామకాన్ని గురించిన నిబంధనలు, ఉర్దూభాష ప్రతిపత్తిని గురించిన హామీలు సరిగానే వున్నాయి. విదేశ్వరక్షణ ప్రత్యేక రక్షణలు యివ్వడాన్ని అంతా బలపరుస్తారు

తెలంగాణా నుండి ఎన్నుకోబడిన శాసనసభ్యులందరికీ యేర్పడే ప్రాంతీయ సంఘానికీ రాష్ట్ర అసెంబ్లీకి విభేదాలు వస్తే గవర్నరుకు అంతిమ నిర్ణయంచేసే అధికారం వుంటుందనే మరకు ఈ ఒప్పందంలో వుంది ముఖ్యమంత్రి తెలంగాణా నుండి ఎన్నుకోబడిన శాసనసభ్యుడైనా సరే ప్రాంతీయ సంఘంలో వుండకూడదట దీని ఆంతర్యమేమిటి?

ముఖ్యమంత్రి శాసనసభకు మంత్రివర్గానికి సారథ్యం వహించేవాడు గదా! అందుచేత ముఖ్యమంత్రి ఏ ప్రాంతం వాడైనా ప్రాంతీయ సంఘంలో వుండటం అవసరం కదా! తెలంగాణా అభివృద్ధికి ప్రాంతీయ సంఘంలో వచ్చే సూచనలను, సలహాలను గమనించి వాటిని మంత్రివర్గం చేతనూ, శాసనసభ చేతనూ ఒప్పించ వలసిన ముఖ్యమంత్రిని ప్రాంతీయ సంఘంలో వుండరాదని నిషేధించడం పొరపాటుకాదా?

తెలంగాణా అభివృద్ధికి ప్రత్యేకశ్రద్ధ వహించాలంటే ఒకొక్కరులకునచ్చచెప్పుకోవడం, సమన్వయ పరచుకోవడం అవసరం ఐక్యతద్వారానే తెలుగుదేశాభివృద్ధిని సాధించ గలుగుతాము అలాగే వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిసాధించగల్గుతాము అలా టపుడు శాసనాధికారం ఆంధ్రప్రదేశ్ శాసనసభకు మాత్రమే వుందని ఒకవైపున చెబుతూ, ప్రాంతీయ సంఘ సలహాలను శాసనసభ అంగీకరించకపోతే రెండోవైపున గవర్నరుకు అంతిమ నిర్ణయాధికారం యివ్వడం సబబుకాదు ఇలా చేయడంద్వారా, గవర్నరుకు ఉభయులపైనా పెత్తనం యివ్వడ మవుతుంది

విచిత్రమేమంటే ఈ ఒప్పందంలో 9 క్లాజులు వున్నప్పటికీ, అన్నీ ప్రాంతీయ సంఘానికి ఫలానా అంశాలపై సలహా యిచ్చే అధికారాన్ని సూచించుతున్నాయేగాని, తెలంగాణా అభివృద్ధికి ఏయే ప్రాజెక్టులను పరిశ్రమలను నిర్మించుతారో తెలుపలేదు అదొక బలహీనత అవడంలో సందేహంలేదు

ప్రజారోగ్యం, స్థానికపరిపాలన, కుటీరపరిశ్రమలు, సహకార సంఘాలు మార్కెటులువంటి అంశాలు ఎందుకు ప్రత్యేకించాలో బోధపడటం లేదు ప్రజారోగ్యం పారిశుధ్యం వంటివి రాష్ట్రమంతటా సాధించవలసినవేగదా? ఇలా అందరికీ సంబంధించిన అనేక అంశాలను ప్రత్యేకించడం ద్వారా ప్రాంతీయ సంఘం శాసనాధికారంలేని, చిన్న అసెంబ్లీగా తయారవుతుంది ప్రజాస్వామ్యం, జాతైక్యత పెంపొందడానికి తోడ్పడుతుందికాగా తగాదాలకు దారితీసి, తీర్పుచెప్పే అధికారం గవర్నరుకు అప్పగించేందుకు తోడ్పడుతుంది

కాబట్టి ఉభయ ప్రాంతాలలోని ప్రజాస్వామ్యవాదులు ఒప్పందంలోని మరతులను జాగ్రత్తగా పరిశీలించి, అవసరమైన సవరణలను చేసేందుకు కృషి చేస్తారనిఆశించుతున్నాం అంధ్ర జాతైక్యతను సాధించేందుకు గవర్నరు ప్రత్యేకాధికారాలను తొలగించి ప్రజాస్వామ్య హక్కులను రక్షించేందుకు పాటుపడతారని విశ్వసించుతున్నాం

విరుద్యోగులకు జీవనభృతి

లోక్‌సభలో కమ్యూనిస్టు సభ్యుని అనధికార బిల్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 10

నిరుద్యోగులకు ప్రభుత్వం జీవనభృతి కల్పించాలని కోరుతూ శ్రీ వి పి జాయర్ (కమ్యూనిస్టు) ప్రతిపాదించిన బిల్లును లోక్‌సభ నేడు తిరస్కరించింది ఈ బిల్లును ప్రజాభిప్రాయ సేకరణకు పంపాలని శ్రీ జాయర్ కోరారు

దేశంలో నిరుద్యోగ పరిస్థితి తీవ్రతరమౌతోందని, ఇంకా తీవ్రం అవుతోందని శ్రీ జాయర్ అన్నారు

బిల్లును బలపరుస్తూ కమ్యూనిస్టు సభ్యులు శ్రీ సాధనగుప్త, విఠల్ రావు గారలు ప్రసంగించారు

కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ అబిదలీ బిల్లును వ్యతిరేకిస్తూ, ఇది పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రజలపై అదనపు భారాన్ని మోపుతుందన్నారు

సోవియట్ రష్యాలో పర్యటిస్తున్న భారతీయ సాంస్కృతిక ప్రతినిధిబృందం జాయకులు శ్రీ ఎ కె చందా మాస్కో టెలివిజన్ కార్యక్రమంలో ప్రసంగించారు

సూయజ్‌ను అంతర్జాతీయం చేయడంవల్ల వచ్చే ప్రమాదం

మధ్యప్రాచ్యంపై పాశ్చాత్యదేశాల ఆర్థిక ప్రాబల్యం హెచ్చుతుందని రాజాజీ హెచ్చరిక

మద్రాసు, ఆగస్టు 11

సూయజ్ కాలువను అంతర్జాతీయం చేయాలనే ప్రయత్నాలను శ్రీ రాజగోపాలాచారి నేడు విమర్శించారు 1888 ఒప్పందంలో దీనికి అవకాశమే కల్పించబడలేదని, యుద్ధంవస్తే కాలువ తటస్థ పాత్రను నిర్వహించాలని మాత్రమే ఆ ఒప్పందంలో వుందని ఆయన అన్నారు

ప్రపంచ వ్యవహారాల భారతీయ సమితి ఆధ్వర్యాన ఒక విహారంగ సభలో శ్రీ రాజగోపాలాచారి మాట్లాడుతూ, పాశ్చాత్య రాజ్యాలు ఏర్పాటుచేస్తున్న సూయజ్ సమావేశాన్ని ప్రస్తావించారు. కాలువను అంతర్జాతీయం చేయడమే ఆ సమావేశం లక్ష్యంగా కనబడుతోందన్నారు అది జరిగినట్లయితే, కాలాన్ని వెనక్కి మళ్లించడమే అవుతుందని, మధ్య ప్రాచ్యదేశాల ఆర్థికస్వతంత్ర పాశ్చాత్య రాజ్యాలపై ఆధారపడుతుందని అన్నారు అంతే గాక కాలువను అంతర్జాతీయంచేస్తే, దానిని రక్షించడానికి పాశ్చాత్య రాజ్యాలు తమ సేనల్ని, నావికాదళాన్ని అక్కడ వుంచవలసివస్తుంది. అది క్రమంగా కాలువ చుట్టుప్రక్కలగల దేశాలపై పశ్చిమ దేశాల ఆర్థికప్రాబల్యం పెరుగుదలకు దారితీస్తుంది చరిత్ర పునరావృతమవుతుంది మధ్యప్రాచ్యం పాశ్చాత్య రాజ్యాలదయాదాక్షిణ్యాలపై ఆధారపడవలసివస్తుంది అని శ్రీ రాజగోపాలాచారి పేర్కొన్నారు

సూయజ్ కాలువలో నౌకాయానం స్వేచ్ఛగా సాగేంత కాలమూ సూయజ్ కాలువ కంపెనీ నిధులను విడుదలచేయడానికి బ్రిటన్‌కి హక్కు లేదన్నారు

కాబినెట్ పైఖరిని శ్రీరాజగోపాలాచారి హర్షిస్తూ, ఆయన అసాధారణమైనసహనాన్ని ప్రదర్శించాడన్నారు ఆయన స్థానంలో వుండేవారైనా ఇంతే సహనం ప్రదర్శిస్తారని భావించలేనన్నారు

కాబినెట్‌ని నిందిస్తూ ఇటీవల బ్రిటిష్ ప్రధాని ఈడెన్ చేసిన ప్రసంగం బ్రిటిష్ సామ్రాజ్యవాద స్వరూపాన్ని ప్రపంచానికి బహిర్గతంచేస్తుందన్నారు

సోవియట్ సూచనకు చైనా హర్షం

హాంకాంగ్, ఆగస్టు 11

సూయజ్ సమావేశం గురించి సోవియట్ ప్రభుత్వం చేసిన సూచనలను చైనా పూర్తిగా బలపరుస్తున్నదని చైనా కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'పీపుల్స్‌డెయిలీ' నేడు సంపాదకీయం రాసింది

"సూయజ్ కాలువ సమస్యను శాంతియుత సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకోవాలనే ఉద్దేశం పశ్చిమరాజ్యాలకు నిజంగా ఉన్నట్లయితే, సోవియట్ సూచనలను అవి నిరాకరించడానికి కారణాలేవీలేవు అని ఆపత్రిక రాసింది

చైనాలాంటిమహారాజ్యం ఆ సమావేశంలో పాల్గొనవలసిన ఆవశ్యకత ఉన్నదని సోవియట్ ప్రభుత్వం ప్రత్యేకంగా తెలిపింది అని ఈపత్రిక ఉదహరించింది

ఈజిప్టు విముక్తి సేనలకు శిక్షణ

కైరో, ఆగస్టు 11

ఈజిప్టుమంత్రివర్గ సభ్యులలో ఒకరి జాయకత్వాన వున్న జాతీయ విముక్తి దళాలకు రేపటినుంచి సైనిక శిక్షణ ప్రారంభమవుతుంది

ప్రభుత్వోద్యోగుల సెలవులు నేటి రాత్రి నుంచి రద్దుచేయబడతాయి

తొందరపడవద్దు

ఈజిప్టుకు లెబనాన్ సలహా

బీరూట్, ఆగస్టు 11

సూయజ్ సమస్యమీద తొందరపాటుగా వ్యవహరించవద్దని లెబనాన్ అధ్యక్షుడు కామిల్ చామోన్ ఈజిప్టు అధ్యక్షుడు నాజర్‌కు తెలియచేస్తున్నట్టు విశ్వసనీయవర్గాలద్వారా తెలుస్తుంది

లెబనాన్ విదేశీ వ్యవహారాల మంత్రి చమ్యూయల్ సలీమ్ నేడు సైగోన్‌కు ఈ సందేశాన్ని పంపించారు

బుద్ధ జయంతి ఉత్సవాలు

నవంబరులో విద్వత్‌గోష్ఠి

న్యూఢిల్లీ, ఆగస్టు 11

ఈనెలచివరనుండి మళ్ళీ ప్రారంభమవుతున్న బుద్ధ జయంతి ఉత్సవాల సందర్భంలో విద్వత్పూర్ణమైన ఒక గోష్ఠి, ఒక బౌద్ధ కళాప్రదర్శనం జరుగుతాయి

ఈనెల సాహిత్య తత్వశాస్త్ర రంగాలకు బౌద్ధంచేసినసేవ, బుద్ధునిసందేశం అనే విషయంపై ఈ గోష్ఠి నవంబరు 26 నుంచి 30 వరకు జరుగుతుంది

ఆగ్నేయాసియాలోని బౌద్ధదేశాల నుండి, అమెరికా, సోవియట్, తదితర దేశాలనుండి సుమారు 100 మంది ప్రతినిధులు పాల్గొంటారని అంచనా వేశారు విద్యా సాంస్కృతిక సంఘం సహకారంతో ఇది ఏర్పాటు చేయబడుతోంది

బుద్ధజయంతి ఉత్సవాల సంఘం కార్యవర్గం నేడిక్కడ సమావేశమైంది బుద్ధజయంతి ఉత్సవాల కార్యక్రమ విశేషాలను ఈ సమావేశంలో రూపొందించారు రాధాకృష్ణన్ ప్రభృతులు కూడా సమావేశంలో పాల్గొన్నారు

దామోదరలోయ కార్మికుల ప్రదర్శన

వచ్చేవారం పార్లమెంటుఎదుట

అలహాబాద్, ఆగస్టు 11

దామోదరలోయ కార్పొరేషన్‌లో క్రమించి చేయబడిన మందుమంది కార్మికులు వచ్చేవారం ఢిల్లీలో పార్లమెంటు భవనంవద్ద ప్రదర్శనలు జరుపుతారని కార్పొరేషన్ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ ఎన్ చక్రవర్తి నేడు తెలియజేశారు

కార్పొరేషన్ కార్మికులలో 1700 మంది తొలగించబడ్డారని, ఇంకా చాలమందికి ఆ గతి పట్టవచ్చునని ఆయన అన్నారు

దామోదరలోయ పథకంలో మొదటిదశ పూర్తికావస్తున్నదనే సాకుతో అధికారులు కార్మికులను తగ్గిస్తున్నారు మొదటిదశ పూర్తికావడానికి ఇంకా చాలకాలం పడుతుంది అని ఆయన అన్నారు

ప్రత్యామ్నాయమైన పని చూపకుండా క్రమించి చేసినట్లయితే, కార్మికులు సమ్మె చేయడం తప్పనిసరి అవుతుందన్నారు, అసలీపరిస్థితి సమ్మె నిర్ణయం తీసుకోవాల్సివస్తుంది

బీహార్‌లో బేదఖల్ వ్యతిరేక వుద్యమం

ఆగస్టు 15 నుంచి

సోషలిస్టుపార్టీ ఆధ్వర్యాన

హైద్రాబాద్, ఆగస్టు 11

బీహార్‌లో కాలువార్ల తొలగింపు పథకం, హెచ్చుపన్నులకు వ్యతిరేకంగా సోషలిస్టుపార్టీ ఆగస్టు 15 నుంచి సత్యాగ్రహోద్యమం ప్రారంభించుతుందని డాక్టర్ రామమనోహర్ లోహియా నేడిక్కడ బహిరంగసభలో ప్రకటించారు

ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని శ్రీ లోహియా చెప్పారు ప్రభుత్వ పంచవర్ష ప్రణాళిక నిరుద్యోగ సైన్యాన్ని తయారుచేసిందని, ద్వితీయ ప్రణాళిక ఆ సైన్యాన్ని పెంచుతోందని అన్నారు

కాంగ్రెస్ ప్రభుత్వానికి రక్తదాహంఏర్పడిందనిఆయనఖండించారు గత ఎనిమిదేళ్లలో ప్రభుత్వం పాల్గొంచిన కాల్పులు, 75 ఏళ్ల విదేశీపాలనలో కాల్పులకన్నా ఎక్కువన్నారు మరే దేశంలోనూ, ప్రజల ఆందోళనను ప్రభుత్వం ఇంత అజాగరూకంగా చూడటంలేదన్నారు

బాబును తీసుకు పోకున్నాడని తెలుస్తుంది

సూయజ్‌ను జాతీయం చేయడాన్ని సమర్థిస్తూనే, ఆయన రేపు పాటు ప్రతి కాబినేటులోనూ మాట్లాడేటప్పుడు తన నిర్ణయాలను ఒడిదుడుకులు లేకుండా తెలపమని తన లేఖలో కోరుతున్నారట

వచ్చే ఎన్నికల్లో 15 రోజుల్లోనే పోలింగ్ పూర్తి

ఎన్నికల కమిషన్ నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 11

వచ్చే జనరల్ ఎన్నికల్లో పోలింగ్ పదిహేనురోజుల్లో — 1957 ఫిబ్రవరి ఒకటవతేదీన ప్రారంభమై ఫిబ్రవరి 15 వ తేదీలో సమాప్తం కావాలని ఎన్నికల కమిషన్ కాంక్రీటుగా నిర్ణయించింది

లోక్‌సభకు, రాష్ట్ర శాసనసభలకూ జరిగే ఎన్నికల ఫలితాలన్నీ ఫిబ్రవరి పిలాభనలోగానే ప్రకటించబడతాయి

సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ యస్ చంద్రశేఖర అయ్యర్ డీలిమిటేషన్ కమిషన్ అధ్యక్షులుగా వుంటారని తెలుస్తోంది

రాష్ట్రాల బిల్లును రాజ్యసభకూడా ఆమోదించిన తరువాతే డీలిమిటేషన్ కమిషన్ నియమించబడుతుంది

విదేశ నూనె శుద్ధి కర్మాగారాలు

జాతీయం చేయాలని లోక్‌సభలో శ్రీ సాధనగుప్త విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 10

భారత దేశంలోవున్న మూడు విదేశీనూనెశుద్ధి కర్మాగారాలు ఎంతెంతగా లాభాలు గడిస్తున్నాయో ప్రభుత్వం పరిశీలించుతున్నదని నేడు లోక్‌సభలో మంత్రి స్వర్ణసింగ్ తెలియజేశారు

మన దేశంనుండి విదేశాలకు అదే పనిగా ధనం తరలిపోకుండా జాగ్రత్తపడేందుకు అవసరమైనప్పుడు అవసరమైన చర్యలు తీసుకోబడతాయని కూడా ఆయన చెప్పారు

మన దేశంలోని విదేశీనూనె శుద్ధి కర్మాగారాలకు సంపాదించుకున్న విపరీత లాభాలను గురించి కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ సాధనగుప్త లేవదీసిన ప్రశ్నపై అరగంటపాటు సభలో చర్చ జరిగిన పిమ్మట మంత్రి పై జవాబు చేశారు

చర్చను ప్రారంభిస్తూ శ్రీ సాధనగుప్త మనదేశాన్నుండి విదేశాలకు లాభాలరూపంలో తరలిపోతున్న ధనాన్ని ఆపేందుకుగాను విదేశీనూనె శుద్ధి కర్మాగారాలను జాతీయం చేయవలసిన ఆవశ్యకతను వివరించారు

బొంబాయి-హౌరాల మధ్య స్టీమర్ సర్వీస్

ఆంధ్ర అసెంబ్లీలో ప్రస్తావన

కర్నూలు, ఆగస్టు 10

వ్యాపార, వాణిజ్యాలను అభివృద్ధి పరచడానికై ప్రతినెల బొంబాయి, హౌరాలమధ్య దారిలోఉన్న రేవులను చూచుకుంటూ స్టీమర్ సర్వీస్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను గురించి కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రభుత్వ సలహాను కూడా కోరిందని విద్యుచ్ఛక్తిశాఖామంత్రి శ్రీ లచ్చన్నగారు శ్రీ వెంకటసుబ్బయ్య, శ్రీ మందపాటి జాగిరెడ్డిగార్లు అడిగిన ప్రశ్నకు జవాబిచ్చారు

ఇలాంటి ప్రతిపాదనను రాష్ట్రప్రభుత్వం ఇదివరకే చేసిందన్నారు వివిధ రాష్ట్రాలలోని మైనరేవులు కూడ ఈ సర్వీసుకింద కట్టాయకనక, ఇక్కడవున్న మైనరేవులను గురించి కేంద్ర ప్రభుత్వం కొన్నివివరాలు అడిగిందన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఆ సమాచారాన్ని సేకరిస్తున్నదని, ఈ సర్వీసులో మూడాలు ప్రయాణం చేయడానికికూడ నిలవుతుంటేనా పరిశీలిస్తున్నదని మంత్రి చెప్పారు

(పి పి)

బ్రిటిష్, ఫ్రెంచి నౌకల బహిష్కరణ

భారత రేవుకార్మికుల ఆలోచన

బొంబాయి, ఆగస్టు 11

సూయజ్ కాల్వ జాతీయకరణ పాటుగా తీసుకోవలసిన చర్యలను ఆలోచించడానికై, దేశమంతటాగల రేవు కార్మికుల సంఘాలు సమావేశమవ్వాలని బొంబాయి కార్మికుల, రేవు కార్మికుల సమావేశం నేడు పిలుపిచ్చింది

బ్రిటిష్, ఫ్రెంచి నౌకలను బహిష్కరించాలని ఈజిప్టు రేవు కార్మికుల సంఘాలు చేసిన విజ్ఞప్తిని ఈ సమావేశం పరిశీలించింది ఇది దేశాన్ని కంతటికీ సంబంధించిన విషయమైనందున, విస్తృతమైన మహాసభ దీనిపై నిర్ణయం తీసుకోవాలని అభిప్రాయపడింది

కలకత్తాలో ప్ర. సో. నాయకుల చర్చలు

ఎన్నికల ఒప్పందాల గురించి

కలకత్తా, ఆగస్టు 11

ప్రజాసోషలిస్టుపార్టీ కార్యాలయాధ్యక్షుడు శ్రీ గంగాశరణ సింగ్, శ్రీ ఆచార్య ప్రకాశ్ నారాయణ, శ్రీ అశోక్ మెహతా నేడు కలకత్తా వచ్చారు

పశ్చిమ బెంగాల్లో వచ్చే ఎన్నికలలో వామపక్ష పార్టీలతో ఒప్పందం చేసుకోవడం అవసరమా కాదా అనే విషయాన్ని గురించి వీరు రాష్ట్ర ప్రజాసోషలిస్టు కార్యకర్తలతో చర్చలు జరుపుతున్నారు తమచర్చలను గురించి అడిగిన ప్రశ్నలకు వారు సమాధానం చెప్పడానికి నిరాకరించారు

ఇపుడు తెలిసిన సమాచారాన్ని బట్టి, ఎడమల ప్రజా సోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం ఢిల్లీలో సమావేశమైనపుడు ఆచార్య కృపలానీ, అశోక్ మెహతా ప్రభృతులు ఎన్నికల సర్దుబాట్లు ఏదో ఒకరూపంలో కాంగ్రెస్‌తో చేసుకోవచ్చునాని, కమ్యూనిస్టులతో మాత్రం కూడదని గట్టిగా వాదించారట

పీటర్ ఆల్వారిస్, యస్ యం జోషీ ప్రభృతులు సంయుక్త మహారాష్ట్ర సమితి తరఫున ఎన్నికలలో పోటీ చేయాలన్నారట దీని అర్థం కమ్యూనిస్టులతో కూడా సర్దుబాట్లు చేసుకోవాలనే ఎందుకంటే సంయుక్త మహారాష్ట్ర సమితిలో కమ్యూనిస్టులున్నారు అయితే బొంబాయి కాంగ్రెసు కమ్యూనిస్టులతో మాత్రం కూడదని గట్టిగా వాదించారట

పీటర్ ఆల్వారిస్, యస్ యం జోషీ ప్రభృతులు సంయుక్త మహారాష్ట్ర సమితి తరఫున ఎన్నికలలో పోటీ చేయాలన్నారట దీని అర్థం కమ్యూనిస్టులతో కూడా సర్దుబాట్లు చేసుకోవాలనే ఎందుకంటే సంయుక్త మహారాష్ట్ర సమితిలో కమ్యూనిస్టులున్నారు అయితే బొంబాయి కాంగ్రెసు కమ్యూనిస్టులతో మాత్రం కూడదని గట్టిగా వాదించారట

కమ్యూనిస్టులతో ఎన్నికల సర్దుబాట్లు చేసుకుంటే అయితే, నేను "ముఖ్యమైన చర్య" తీసుకోవలసి వస్తుందని అశోక్ మెహతా చెప్పారట

వీటన్నింటిదృష్ట్యా జయప్రకాశ్-అశోక్ మెహతా చర్చలకు ప్రాముఖ్యం వుంటుందని అంటున్నారు

ద్విభాషారాష్ట్ర ప్రతిపాదన

కేరళ, కర్ణాటక కాంగ్రెసు అధ్యక్షుల తిరస్కృతి

త్రివేంద్రం, ఆగస్టు 10

దక్షిణ భారతంలో ద్విభాషా, త్రిభాషా రాష్ట్రాలనిర్మాణం తక్షణ పరిస్థితుల్లో సాధ్యంకాదని తిరువాంకూర్, కొచ్చిన్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎ పి ఉదయభానుడు నేడిక్కడ ప్రకటించారు

కేరళ, కర్ణాటక రాష్ట్రాలను ఒకే రాష్ట్రంగా చేయాలని పార్లమెంటులో కొందరు చేస్తున్న ప్రతిపాదనపైఆయన వ్యాఖ్యానించుతూ యిలా అన్నారు

దక్షిణాదిన పెద్దరాష్ట్రనిర్మాణానికి నేను పూర్తిగా వ్యతిరేకినికాను కాని అందుకు ఆలోచించే ముందు ఇక్కడున్న వాస్తవిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకోవాలి గదా! తమిళ, కేరళ ప్రజలు దక్షిణప్రదేశ్ నిర్మాణానికి ఏమాత్రం ఉత్సాహపడటం లేదన్నది వారు గ్రహించడం అవసరం.

హుల్లీనుండి కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సి బైఅంగ్లీ ఒక ప్రకటనచేస్తూ కర్ణాటక, కేరళ ద్విభాషా రాష్ట్ర నిర్మాణానికి కర్ణాటక ప్రజలు పూర్తిగా వ్యతిరేకమని స్పష్టంచేశారు

గుజరాత్ కాల్పులకు నిరసనగా బొంబాయిలో హర్తాలు

ఆగస్టు 13 న జరపమని మహారాష్ట్ర సమితి విజ్ఞప్తి

బొంబాయి, ఆగస్టు 11

గుజరాత్‌లో కాల్పులకు బలియైనవారికి సానుభూతిగా బొంబాయిలోని దుకాణదారులు, గుమస్తాలు, విద్యార్థులు ఆగస్టు 18 వ తేదీన హర్తాలు జరిపాలని కోరుతూ నేడు సంయుక్త మహారాష్ట్ర సమితి బొంబాయి శాఖాధ్యక్షుడు శ్రీ నాసిర్ బహూచా నేడొక విజ్ఞప్తిచేశారు

పారిశ్రామిక కార్మికులు, బస్సు కార్మికులు హర్తాలలో పాల్గొనవలసరం లేదని ఆయన ప్రకటించారు

గుజరాత్‌లోని వివిధప్రాంతాల్లో జరిగిన అమానుషమైన పోలీసు కాల్పులపై న్యాయవిచారణ జరపాలని డిమాండ్ చేయాలని ఆయన కోరారు

లండన్ సభకు రష్యా ప్రతినిధులు

మాస్కో, ఆగస్టు 11

సూయజ్ సభలో పాల్గొనేందుకై వెళుతున్న సోవియట్ ప్రతినిధివర్గానికి విదేశాంగమంత్రి షెపిలోవ్ నాయకుడుగా వుంటారని వీరు మంగళవారం లండన్ బయలుదేరుతారని, టాస్ వార్తాసంస్థ ప్రకటిస్తుంది

షెపిలోవ్‌తో విదేశాంగశాఖ ఉపమంత్రి పెమెనోవ్, విదేశాంగశాఖ సమన్వయాధ్యక్షులు అధ్యక్షులు జియాట్సేవ్‌లు లండన్ వెడతారు.

సూయజ్ సభకు గ్రీసు తిరస్కారం

ఏథెన్సు, ఆగస్టు 11

సూయజ్ సమస్యపై లండన్‌లో జరిగే సమావేశానికి రావలసిందని పాశ్చాత్యరాజ్యాలు పంపిన ఆహ్వానాన్ని నేడు గ్రీకుప్రభుత్వం నిరాకరించింది

ఇంతకు పూర్వం గ్రీసు సూయజ్ సభ కాలాన్నీ, ప్రదేశాన్నీ మార్చవలసిందని కోరింది దానిని బ్రిటన్ నిరాకరించింది

నేడు అమెరికా రాయబారి తర్స్టన్, బ్రిటిష్ రాయబారి లాంబెర్ట్ గ్రీసు విదేశాంగమంత్రి అకిరోపోలస్‌ను కలుసుకొని మాట్లాడారు

తర్వాత గ్రీక్ మంత్రివర్గంలోని ముఖ్యులు నేడు ఆయనతో సేపు క్రమంగా సుంచిరెడ్డలన్నీ చర్చించి సభకు వచ్చిన ఆహ్వానాన్ని తిరస్కరించడానికే నిర్ణయించారు

"సమావేశం జరపడానికి నిర్ణయించిన పరిస్థితులూ, ప్రస్తుతం గ్రీసు వున్న ప్రత్యేక పరిస్థితులూ" గమనించి తామీ సభలో పాల్గొనడం వలన సమస్యా పరిష్కారానికి తోడ్పడలేమని భావిస్తున్నట్లు ప్రభుత్వం తన ప్రకటనలో తెలిపింది

ఈ నిర్ణయాన్ని విదేశాంగమంత్రి బ్రిటన్, అమెరికన్ రాయబారులకు తెలిపారు

గ్రీసు ప్రజలలో జాతరకు అనుకూలత బలంగా వుండడమూ, గ్రీసు వ్యతిరేకిస్తున్నా సైప్రస్ దేశ భక్తుల్ని బ్రిటన్ పురితియ్యడమూ, సమావేశానికి పోవద్దని ప్రతిపక్షాలు, పార్లమెంటులో కాదించడమూ [illegible] అరబ్బు దేశాలన్నిటినుండి వచ్చిన సలహాలు కూడ గట్టుకోలేక ఆలోచనా తిరస్కారానికి కారణాలుగా భావించవచ్చుతోంది

ఈజిప్టు మీద దాడి జరిగితే-

అరబ్బు కార్మిక సంఘాల నిర్ణయం

కైరో, ఆగస్టు 11

అరబ్బు కార్మికసంఘాల అంతర్జాతీయ కార్మిక సమాఖ్య కార్యవర్గం నేడు కైరోలో సమావేశమై ఈజిప్టుపై కార్మికులమీద దాడి జరిగితే అరబ్బు దేశాలన్నీ ఏవిధంగానైనా సరే పాశ్చాత్య రాజ్యాలకు సూచనలు పోకుండా ఆపాలనీ, దానికై గనులనూ, కర్మాగారాలనూ ధ్వంసంచేయవలసివచ్చినా సంకోచించరాదనీ తీర్మానించాయని అల్ అహ్రామ్ పత్రిక వ్రాస్తోంది

ఈజిప్టుమీద దాడిచేసిన దేశాల నౌకలనూ, విమానాలను అరబ్బులు బహిష్కరించాలని కూడా ఆ సభ తీర్మానించిందట అటువంటిపిలుపులో అరబ్బుదేశాలలోని విదేశీ సైనిక స్థావరాలను ధ్వంసం చేయాలని కూడా నిర్ణయం తీసుకొన్నదట

అమ్మాన్ ప్రదర్శనలు

పాశ్చాత్య రాజ్యాల ధోరణికి అసమ్మతిగా

అమ్మాన్, ఆగస్టు 11

ఈజిప్టు యెడ బ్రిటిష్, ఫ్రాన్సు, అమెరికాలు చూపుతున్న వైఖరిని నిరసిస్తూ నేడు జోర్డాన్ రాజధాని అమ్మాన్‌లో పెద్ద ప్రదర్శనం జరిగింది

లండన్ సమావేశం ప్రారంభమయ్యే రోజున గురువారంనాడు జనరల్ సమ్మె, వచ్చే మంగళవారంనాడొక ప్రదర్శనమూ జరిపి పాశ్చాత్య రాజ్యాల ధోరణికి అసమ్మతి తెలపాలని ప్రజలకు విజ్ఞప్తిచేస్తూ జోర్డాన్ రాజకీయ పార్టీలు ప్రకటించాయి

శాసనసభసమావేశం

కర్నూలు, ఆగస్టు 11

ఆంధ్ర శాసనసభ సోమవారం నుండి ఉదయం ఎనిమిదన్నరకు సమావేశమవుతుంది మధ్యాహ్నం ఒకటిన్నరవరకు సమావేశం వుంటుంది

ఇంతవరకు 11.5 గంటల మధ్య సమావేశాలు వుండేవి

గుజరాతీ విద్యార్థి మండలి జేజేలు

పదవులకు రాజీనామా లిచ్చినవారికి

అహమ్మదాబాద్, ఆగస్టు 11

ద్విభాషారాష్ట్ర నిర్ణయానికి వ్యతిరేకంగా శాంతిగురోజుల క్రింద సత్యాగ్రహాలను మొదట ప్రారంభించిన మహాగుజరాత్ విద్యార్థి సమితి నేడొక తీర్మానంచేస్తూ— ద్విభాషా రాష్ట్ర నిర్మాణానికి అనుమతి తెలుపుతూ అహమ్మదాబాద్ మేయర్, ఉపమేయర్, తదితరులూ తమ పదవులకు రాజీనామాలిచ్చి సంఘానికి అభినందనలు తెలియజేశారు

ఇతర స్థానికసంస్థలలోని ఇతరాంగ్రెసు సభ్యులు కూడా రాజీనామాలిచ్చి ప్రత్యేక మహాగుజరాత్ రాష్ట్రంకోసం జరుగుతున్న పోరాటంలో పాల్గొనవలసిందిగా విద్యార్థి సమితి విజ్ఞప్తిచేసింది

దీవుల నిచ్చుటకు రష్యా అనంగీకారం

జపాన్ విదేశాంగమంత్రి ప్రకటన

మాస్కో, ఆగస్టు 11

తాను ఎంతో తర్జనభర్జనపడి, యుద్ధకాలంలో స్వాధీనపరచుకొన్న దీవుల్ని సోవియట్ నాయకులు సమీక్షించి వదలుకున్నారని నేడు జపాన్ విదేశాంగమంత్రి మామోరూ షిగెమిట్సూ పత్రికా విలేఖరులతో అన్నారు

అయితే తాను తర్జనభర్జనపడేమిటో మాత్రం ఆయన చెప్పలేదు

శాంతియుతంగా సూయజ్ సమస్య పరిష్కారం

శ్రీ పంత్ ఆశాభావం

లక్నో, ఆగస్టు 11

ప్రపంచంలో శాంతి రక్షణ అత్యవసరం. యుద్ధంవస్తే ఈ అణుయుగంలో సర్వనాశనం అవుతుంది అని కేంద్ర రక్షణశాఖామంత్రి పండిట్ పంత్ నేడిక్కడ బహిరంగసభలో మాట్లాడుతూ అన్నారు

సూయజ

కావలి - కనుపూరు కాల్వ మంజూరు పట్ల హర్షం

ప్రాథమిక చర్యలను ప్రభుత్వం వెంటనే తీసుకోవాలని శ్రీ బస్వారెడ్డి శంకరయ్యగారి ప్రకటన

నెల్లూరు, ఆగస్టు 10

నెల్లూరు జిల్లా రైతుసంఘం కార్యదర్శి శ్రీ బస్వారెడ్డి శంకరయ్యగారు యిలా ప్రకటిస్తున్నారు.

కావలి - కనుపూరు కాల్వల త్రవ్వకం నాగార్జున ప్రాజెక్టు చివరభాగంలో కాని సాధ్యంకాదని ఆంధ్ర ప్రభుత్వ వర్గాలలో కొందరు లేవదీసిన అనుమానాలతల్లో నిరాశతోనున్న నెల్లూరు జిల్లా ప్రజలు ఇటీవల ఆంధ్ర ఇరిగేషన్ బోర్డు కావలి - కనుపూరు కాల్వల స్కీము ఆమోదించినదని తెలిసి సంతోషిస్తూ తక్షణమే కాల్వల త్రవ్వకానికి తీసుకోవలసిన కర్తవ్యాల గురించి ఆలోచిస్తున్నారు.

ఆంధ్రా ఇరిగేషన్ బోర్డు సిఫార్సులను ఆంధ్ర ప్రభుత్వము ఆమోదించినట్లు తెలుస్తోంది. కాని యీ కాల్వ క్రింద పారుదల - కాల్వ నిర్మాణం వగైరాల గురించి పత్రికలలో సుందర గోళంగా వార్తలు వస్తున్నాయి. పెన్నానదిలోని వరదనీటిని వుపయోగించుకోవడానికి పెన్నానది సంగమ ఆనకట్టనుండి దక్షిణంగా కనుపూరు కాల్వల త్రవ్వి కావలి వరకు కాల్వ నిర్మాణం వగైరాల గురించి పత్రికలలో సుందర గోళంగా వార్తలు వస్తున్నాయి. పెన్నానదిలోని వరదనీటిని వుపయోగించుకోవడానికి పెన్నానది సంగమ ఆనకట్టనుండి దక్షిణంగా కనుపూరు కాల్వల క్రింద నైరుతి దిక్కుగా కావలి వరకు కాల్వల త్రవ్వకానికి తీసుకోవలసిన కర్తవ్యాల గురించి ఆలోచిస్తున్నారు.

ఆంధ్రా ఇరిగేషన్ బోర్డు సిఫార్సులను ఆంధ్ర ప్రభుత్వము ఆమోదించినట్లు తెలుస్తోంది. కాని యీ కాల్వ క్రింద పారుదల - కాల్వ నిర్మాణం వగైరాల గురించి పత్రికలలో సుందర గోళంగా వార్తలు వస్తున్నాయి. పెన్నానదిలోని వరదనీటిని వుపయోగించుకోవడానికి పెన్నానది సంగమ ఆనకట్టనుండి దక్షిణంగా కనుపూరు కాల్వల త్రవ్వి కావలి వరకు కాల్వల త్రవ్వకానికి తీసుకోవలసిన కర్తవ్యాల గురించి ఆలోచిస్తున్నారు.

1 కావలి, కనుపూరు కాల్వల స్కీము నాగార్జునసాగర్ కంట్రోలు బోర్డుచే అంగీకరింపచేయుటకు ఆంధ్ర ప్రభుత్వము తీవ్రమైన కృషి వెంటనే చేయాలి

2 పెన్నానది వరదనీరునువుపయోగించుకొని యీ త్రాగునీటి స్కీము క్రింద జరగవలసిన ప్రాథమిక చర్యలు త్వరగా పూర్తిచేయించేందుకు తగిన స్థానమును నియమించాలి. ఏ కాల్వక్రింద ఎంత పారకమవుతుందో స్పష్టంగా ప్రకటించాలి

3 నాగార్జున సాగర్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించవలసిన పెన్నా బ్యారేజిని వెంటనే నిర్మించుటకు ఆంధ్ర ప్రభుత్వము అంగీకరించి నాగార్జున సాగర్ కంట్రోలుబోర్డు ఆమోదానికి పంపాలి

4 బ్యారేజిదగ్గరనుండి దక్షిణ కాల్వ త్రవ్వుటకు అవసరమైన భూసేకరణ జరిపించాలి.

రిట్రెంచ్ చేయబడే ఉపాధ్యాయులు

తిరిగిఉద్యోగాలు చూపాలని కనిగిరి కమ్యూనిస్టు కమిటీ విజ్ఞప్తి

కనిగిరి, ఆగస్టు 9

నెల్లూరుజిల్లా కనిగిరి తాలూకా కమ్యూనిస్టుకమిటీ ఇటీవల సమావేశమై క్రింది తీర్మానాలు ఆమోదించింది.

ఆంధ్రరాష్ట్రములో మన ప్రభుత్వము ఆరువేలమంది ఉపాధ్యాయులను రిట్రెంచి చేయనున్నది వీరందరు మేనేజిమెంటు ఎయిడెడ్ పాఠశాలలకు సంబంధించినవారే ఒక్క కనిగిరి తాలూకాలోనే 180 మంది ఎయిడెడ్ స్కూళ్ళ ఉపాధ్యాయులను తొలగించుటకు నిర్ణయమైనది రెండో పంచవర్ష ప్రణాళికలో నిరుద్యోగ బాధనుండి ఎంతో మందిని తప్పించి ఉద్యోగవసతులు కల్పించాలని ఒక వైపున ప్రభుత్వము చెప్తూ, రెండో వైపు యీ విధంగా ఎంతో కాలమునుండి ఉద్యోగమున చేస్తుండిన ఉద్యోగస్తులనే తొలగించడము ఘోరము ఇది ప్రభుత్వపాలసీకి పరస్పరవిరుద్ధము, హాస్యాస్పదము

ఈ రిట్రెంచిమెంటును గురించి ఉపాధ్యాయులు చాల భీతావహులు చెందియున్నారు కొన్నికుటుంబాలు తిండికి కూడా యిబ్బందులు పడవలసిన గతి ఏర్పడుచున్నది కనుక ప్రభుత్వము వెంటనే యీ రిట్రెంచిమెంటును ఆపి, ఉపాధ్యాయులకు ఉద్యోగవసతి కల్పించాలని ఈ కమిటీ కోరుచున్నది.

దేశమంతా జరిగే జనరల్ ఎన్నికలతోటి ఆంధ్రలో కూడ అసెంబ్లీ ఎన్నికలు జరపాలని, అలా జరపకపోవడము ప్రజాస్వామిక విరుద్ధమని యీ కమిటీ భావిస్తూ, ఎన్నికలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుచున్నది

"ఆంధ్రప్రభ" అవతరణ సందర్భములో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన రాజకీయ వైఖరులను విడుదల చేయాలని యీ కమిటీ కోరుచున్నది కనిగిరిలో జరిగే సందిగ్ధాంధ్ర ప్రాజెక్టు మహాసభలో అన్ని పార్టీలు, ప్రజలు పాల్గొని సభను దిగ్విజయం చేయాలని, సందిగ్ధాంధ్ర ఎగువకాల్వను సాధించుటకు తాలూకా ప్రజానీకమంతా ఒక్కుమ్మడిగా వ్యవహరించాలని యీ కమిటీ కోరుచున్నది

ట్రేడ్‌యూనియన్ ఐక్యతకై కృషి

ట్రేడ్‌యూనియన్ల కార్యకర్తలకు రాష్ట్ర అధ్యక్షుని విజ్ఞప్తి

గుంటూరు, ఆగస్టు 10

అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసుకు అనుబంధమైన ట్రేడ్‌యూనియన్ ప్రతినిధుల సమావేశం నిన్న ఇక్కడ బి ఐ టి కంపెనీ లేబరుయూనియన్ ఆఫీసులో జరిగింది

ఈ సమావేశానికి 10 యూనియన్ల నుంచి 42 మంది ప్రతినిధులు హాజరయినారు శ్రీ కె యల్ నరసింహం (యం ఎ) ఆంధ్రరాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్షులు, శనివారం జూలై 28,29,30 తేదీలలో జరిగిన అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు జనరల్ కౌన్సిల్ ఆమోదించిన తీర్మానాలు వివరించారు. ట్రేడ్‌యూనియన్ ఐక్యత సాధించుటకు ట్రేడ్‌యూనియన్ కార్యకర్తలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు

రాష్ట్ర ట్రేడ్‌యూనియన్ వుద్యమాన్ని బలపరచుటకు ప్రతి యూనియన్ అనుబంధ సంస్థలో పాటు, ట్రేడ్‌యూనియన్ నిధి కనీసం ఒక్కొక్క రూపాయి చొప్పున వసూలు చేయాలని తీర్మానించారు పట్టణంలోని అన్ని సంఘాలు కలసి కనీసం రు 500/- లు రాష్ట్రమహాసభకు ఇవ్వాలని వాగ్దానం చేశారు.

పాగోలు గ్రామంలో మురుగు వసరు భూమి

ఆక్రమించడానికి చల్లపల్లి జమీందారు యత్నాలు

చల్లపల్లి, ఆగస్టు 11

కృష్ణాజిల్లా నందిగామ తాలూకా పాగోలు గ్రామంలో అనాదినుండి మురుగు పోవడానికి వినియోగ పడుతూన్న కాలువను చల్లపల్లి జమీందారు ఆక్రమించుకోడానికి చూస్తున్నాడు ఆర్ ఎస్ నెం 435,436,437,438, 439, 440 దాఖలా యం 6-03 సెంట్లను చల్లపల్లి జమీందారు ఇప్పటికే పూడా విడిగా వూడ్చించుటకు సన్నాహాలు చేస్తున్నాడు సదరు నెంబర్లన్నీ ఏ రిజిస్టరుదాఖలా భూములుగా వుంటూ దుబ్బులతోడు అనే పేరుతో వ్యవహరింపబడుతూ, నాటినుండి నేటివరకు పాగోలు గ్రామంతాలూకా, భూములయందు గుపోవుటకు వుపయోగపడుతున్నది. కాయి విశాల నాగపూర్వం కృష్ణనీటిని పాగోలు, చల్లపల్లి చెరువులకు పారించే అలగు కాల్వక్రింద వుపయోగపడేది

ఒకవైపున మురుగు వసతులు లేకపోవడం, పంటలు పాడై రైతాంగం ఆందోళన చెందుతున్న సమయంలో వున్న కొద్ది మురుగు వసరును జమీందారు ఆక్రమించడంవల్ల గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు ఈ దురాక్రమణను అరికట్టించ కలసిందిగా గ్రామప్రజలు జిల్లా కలెక్టరుకు టెలిగ్రామలు పంపారు

పెడనలో మరొక చేనేత సహకార సంఘం

స్థాపించాలని చేనేత కార్మికుల ఆందోళన

పెడన, ఆగస్టు 10

ఆంధ్రదేశంలో పెడన ప్రసిద్ధి చెందిన చేనేత పరిశ్రమ కేంద్రంగా వుంది ఇక్కడ 2000 మగ్గాలు, 8000 మంది నేతకార్మికులు ఉన్నారు పెడన వస్త్రాలు దక్షిణాది అంకిటా, హైద్రాబాదు, ఒరిస్సా రాష్ట్రాలలో విరివిగా వాడకంలో వున్నాయి

1948 వరకు పెడనలో 2 చేనేత కో ఆపరేటివ్ సొసైటీలు పనిచేస్తుండేవి 48 లో ఒక సొసైటీకి ఏర్పడిన అనివార్యమగు అటుంటాలవల్ల సొసైటీని లిక్విడేట్ రద్దు చేసుకున్నారు మిగిలిన వార్తు పెద్దవి వీరన్న కో-ఆపరేటివు సొసైటీ 150 మంది సభ్యులతో పనిచేస్తున్నది కాని వాటినుండి నేటి వరకు ఎదుగూ బొదుగూ లేకుండా వుంది ఇందులో 200 మగ్గాలు మాడలేవు

చేనేత కార్మికుల అభివృద్ధికి సహకారోద్యమాన్ని ప్రభుత్వం ప్రోత్సహించుతున్న అవకాశం తీసుకొని 1950 సం॥లో పెడనలో మరి రెండు సొసైటీలు రిజిస్టరు చేయాలని 400 వరకు సభ్యులుగా చేరి షేరు ధనాన్ని బ్యాంకులో డిపాజిట్ చేసి సంఘ స్థాపనకు తీవ్రంగా ఆందోళన సాగించారు

కాని పెడనలోని వార్తు సొసైటీ పాలకవర్గంవారు తమ సొసైటీ మినహా యితర సొసైటీలు యేర్పడి పనిచేయుటకు యిష్టంలేక సంకుచిత స్వార్థ దృష్టి కలవారై స్థానిక సహకార శాఖోద్యోగులను కొందరిని కూడ గట్టుకొని ప్రభుత్వానికి యేవో తీరూరీలు పెట్టసాగారు

ఆ కాలమున్న కమ్యూనిస్టు వ్యతిరేకత అవకాశంగా తీసుకొని సొసైటీ కాలాలనేవారంతా కమ్యూనిస్టులేనని చెప్పే స్థితికిపోయి సొసైటీ రిజిస్టరు గాకుండా ఆపారు చేనేత కార్మికులకు సహకారోద్యమంద్వారా కొంత సహాయం చేయవలసిన ప్రభుత్వం దూరదృష్టవశాత్తు తన అనుచరుల రిపోర్టులను నమ్మి పెడనలో మరో సొసైటీని రిజిస్టరు చేయలేదు ఇందువల్ల కుండలాడి చేనేత కుటుంబాలకు చాల అన్యాయం జరిగింది

నైరాశ్యం పొందుతున్న పెడన కార్మికులు తమ పురోభివృద్ధికి సహకార రోద్యమ ప్రాముఖ్యతను గుర్తించి 1954లో తిరిగి సొసైటీ స్థాపనకు ఆందోళన కొనసాగించి రాష్ట్ర ప్రభుత్వ దృష్టినికూడ ఆకర్షించారు

ఈ ప్రజాందోళనను గమనించి వార్తు సొసైటీపాలకులు, సహకార రోద్యోగులు మరొక సొసైటీ స్థాపనకు తాముకూడా అంగీకరించామన్నారు అలా అంటూనే ఆచరణలో సొసైటీ రిజిస్ట్రేషనుకు ఆటంకాలు కల్పించారు

దీనితో పెడనలోని అత్యధిక నేత కార్మికులలో తీవ్రమైన అసంతృప్తి చెలరేగింది తరువాత పెడన అధికార కాంగ్రెసువర్గీయులుకూడా మరొక సొసైటీ స్థాపనకు సడుంగట్టవలసి వచ్చింది.

కార్యవానికి కాంగ్రెసువాదులు కూడా కాని వార్తుసొసైటీ పాలకవర్గం పెడన అధికార కాంగ్రెసువారిని కమ్యూనిస్టులుగా చిత్రించ పూనినారు

కాంగ్రెసుకమిటీ నివేదిక

ఇటీవల సహకారశాఖ మంత్రి శ్రీ సంజీవయ్యగారు పెడన వచ్చినపుడు పెడన కాంగ్రెసుకమిటీ ఒక మెమొరాండంలో చేనేత కార్మికుల కోరికలను, వారి అసంతృప్తిని స్థానిక సొసైటీ పాలకుల కుట్రలను వివరించి చెప్పారు

పెడన చేనేత పారిశ్రామికుల శ్రేయస్సుకోసం మరొక సొసైటీని తప్పక రిజిస్టరు చేయిస్తామని మంత్రిగారు గట్టిగా వాగ్దానం చేశారు ఈ వాగ్దానం కార్మికులను తృప్తి పర్చింది వార్తు సొసైటీ పాలకులు - సహకార రోద్యోగులు కొందరు మాత్రం ఈ వాగ్దానానికి ఖంగారుపడ్డారు ఎలాగైనా మరో సొసైటీ రిజిస్టరు గాకుండా చేయవలసిన పనులన్నీ చేయసాగారు

ఉన్న సొసైటీని క్రమంగా విస్తరించుకుపోతే మరో సొసైటీ అవశ్యకతేమాత్రమూలేదనే అభిప్రాయాన్ని ఉన్నతాధికారులకు కల్గించుటకు ఉద్యోగస్తులయ్యారు ఇందుకు నిదర్శనంగా 7 తేదిరాత్రి సీనియరు యిన్‌స్పెక్టరు - వార్తు - సొసైటీ పాలకవర్గం తెల్లవారేసరికి 25 - కేక 30 మంది కొత్త సభ్యులను చేర్చినట్లు తెలుస్తున్నది

మంత్రిగారు గట్టి వాగ్దానం యిచ్చాక ఎలాగూ రెండో సొసైటి యేర్పడి పోతుందేమోననే భయంతో - దానిని యెలా చెడగొట్టాలో అనే కావ్రయత్నంతో - చేసిన ప్రతంత్రం మినహా ఉన్న సొసైటీని విస్తరించే ఉద్దేశ్యం పరిశీలించలేదు కనీస కనీసంగా వస్త్రాల చరిత్రలో ఎంత మంది సభ్యులుగా చేరగలరన్నా వీరు నిరాకరిస్తూనే వచ్చారు

అదీగాక ఒకవేళ వారు అప్పుడప్పుడూ 10, 20 మందిని చేయస్తూ వున్నా పెడనలోని 2000 మంది నేత పనివారికి యీ సంఘం ఏమాత్రం తోడ్పడలేదు నిజానికి వార్తుసొసైటీ పాలకవర్గం నడకను 10 సంవత్సరాల నుంచి అర్థంచేసుకున్న పెడన చేనేత కార్మికులకు వార్తుసొసైటీ తమ్ము ఉద్ధరిస్తుందనే ఆశ ఎంతమాత్రం లేదు

అధికారులు పెడన వార్తు సొసైటీ పాలకులయొక్క, స్థానిక సహకారోద్యోగులయొక్క మాటలకు,రిపోర్టులకు చెవియొగ్గుతారేమోనని పెడన చేనేత పారిశ్రామికులు ఆందోళన పడుతున్నారు రెండోవంక సహకార శాఖా మంత్రిగారు స్వయంగా పెడన పరిస్థితులను పరిశీలించి రెండో సొసైటీని రిజిస్టరు చేయిస్తామని యిచ్చిన వాగ్దానాన్ని తప్పక అమలు జరుపుతారని విశ్వసిస్తున్నారుకూడా (వి వి)

పెండ్లి కానుక

ఇనుకపూడి, ఆగస్టు 8

కొత్తపేట తాలూకా (తూ గో జిల్లా) ఇనుకపూడి వాస్తవ్యులయిన శ్రీ బుబాబూబ్ మరీఫ్,కుమారి కాలీమా గార్లు తమ వివాహ సందర్భంలో కమ్యూనిస్టుపార్టీకి విరాళంగా అర్థ నూటపదహార్లు (58 రూ॥లు) యిచ్చి పార్టీపట్ల తమకున్న సానుభూతిని చెల్లడించారు

బెంగాల్ - బీహార్ బిల్లుపై జాయింటు సెలక్టుకమిటీ నివేదిక లోక్ సభకు సమర్పించబడింది

సభలు-సమావేశాలు

గుంటూరుజిల్లా యువజన సంఘం కార్యవర్గ సమావేశం ఈనెల 16 వ తేదీ గుంటూరులో స్టాల్సాగరజ్ హైస్కూలు (నగరంపాలెం)కు ఎదురుగా నున్న శ్రీ జొన్నలగడ్డ జోషి గారి యింటివద్ద జరుగుతుంది సమావేశం మధ్యాహ్నం 2 30 గంటలకు ప్రారంభమవుతుంది. జిల్లా కార్యవర్గ సభ్యులు, తాలూకా, అధ్యక్షు, కార్యదర్శులు యిదే నోటీసుగా భావించి పై సమావేశానికి తప్పక హాజరుకావాలని రాని హైమారావుగారు వ్రాసున్నారు

సంపాదక లేఖలు

బిట్రగుంటలో నీటి కరువు

సహకారయా !

బిట్రగుంటలో ప్రస్తుతమున్న నీటివసతి యేర్పాట్లు దాదాపు 60 సంవత్సరములవాడు 400 మంది కార్మికులకు, 25 యింజన్లకన్నా తక్కువయున్నటువంటి పరిస్థితులలో యేర్పాటు చేయబడింది ఈ నాడు 2000 మంది కార్మికులు, 96 యింజన్లు 15 ప్యాసింజరు బండ్లు, 18 గూడ్సు బండ్లు అంటే సుమారు పదిరెట్లు అయిదురెట్లు పెరిగాయి అయినా నాటికి నేటికి నీటి సౌకర్యములో మార్పు లేదా కన్పించుటలేదు ఇంజన్లను శుభ్రపరచటానికి నిమిత్తం మరికి నీటి వడపోత టాంకును నిర్మించారు పేసరిశాలములో అసలు నీటికే కరువు ఏర్పడేసరికి మరికి నీటికిసైతం కరువు యేర్పడిపోతుంది. అందుచే మరికినీటి వడపోత టాంకును నిర్మించినప్పటికి ఫలితం శూన్యం గత 15 సంవత్సరములనుండి యీ నీటి కరువు యీ గ్రామములో విలయ తాండవమాడుతున్నా రైల్వే అధికారవర్గములవారికి చీమకుట్టినంతయినాలేదు పైగా 'చెవిటి వాని ముందు శంఖనూదినట్లుఅయింది ఈ వర్షాభావ సమయములలో యీ నీటి కరువు తీవ్రరూపము పూని కొన్ని సమయములందు మాడు, కాలగడిచిన మల్ల బోతుతో రైల్వేశాఖవారు నీరు విడువనీ ఘటనలకు అవకాశము లభిస్తాయి ఇటువంటి పరిస్థితులలో కడలంతా నిప్పు, బూడిదలో కట్టంటి వచ్చిన కార్మికులు క్రమము పోగొట్టుకునే నిమిత్తం స్నానానికి సైతం నోచుకోలేకస్థితి కలుగుతూంది పరిస్థితులిట్లున్నా రైల్వేవారు యీనీటి కరువు నివారణకు శాశ్వత పథకాన్ని అమలులోనికి పెట్టకపోగా ఆపూట పబ్బమును గడుపుకోవాలనే వుద్దేశ్యంతో

పేసరిశాలములో అల్లూరు కోడ్డు స్టేషనులో యింజన్ల కన్నిటికీ సిమ్మెంటుతో గడేరు, ఇంజన్లను శుద్ధిపరచుటకు యింజన్లను బెజవాడకు పంపడం వంటి శాశ్వత పనులను చేయిస్తున్నారు కానీ యీ సంవత్సరము జూలై నెలలో 15 వ తేదీనుండి కుంభ్రవజవసినవి యింజన్లను బెజవాడకు పంపక నీటి త్రివత్కల రోజు ఆ పని యింజన్ల శుద్ధి కార్యక్రమమును యధచటనే జరిపిస్తూవచ్చారు అందుమీదట ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు ఆందోళనజరుపగా మరల 18 వ తేదీ నుండి యింజన్లను బెజవాడకు పంపించడం జరిగింది కార్మికుల కాలనీలలో ఉన్నటువంటి కోళాయిలకు యిప్పుడున్నటువంటి రీతిగానే అంటే ఉదయం 45 నిమిషాలు, సాయంత్రం 30 నిమిషాలు నీరువిడిచితే 60 మెట్రలు 75 వేల గ్యాలన్లనీరు, ఇంజన్లకు యుంటుంది అయితే ప్రస్తుతము బిట్రగుంటలో యేర్పాటుచేసి యున్నటువంటి హైలెవల్ ట్యాంకు శక్తి 50 వేల గ్యాలన్లు తత్ఫలితముగా రెండు డయినా దురదృష్టవశాత్తు నీటిపైపు దెబ్బతిన్నప్పుడు చాలా యిబ్బంది కలుగు తూంటాయి ఇటీవల రైల్వేవారు కొండనుకొట్టి చిట్టెలుకను పట్టనరీతిగా, నీటి యిబ్బందిని తొలగించే నిమిత్తం 1 లక్ష రూపాయల ఖర్చుతో కోవూరుతాలూకా రామన్నపాలెం లో చిన్నరిజర్వాయరును నిర్మించి అచటినుండి యిచటి కొవుల లోనికి నీరు రప్పించుటకు ప్రయత్నిస్తున్నట్లు, రెండవపంటకు వెళ్లాలిస్తున్నట్లు, రెండవపంటకు వెళ్లాలిస్తున్నట్లు, ఉన్న పన్నులో రైల్వేవారు భరించుటకు నిశ్చయించినట్లు వినికిడి ఈ వ్యవహారములను పరికిస్తే తుంగల్ పాలనను జ్ఞప్తికి తీసుకొని రాకమానదు

రైల్వేవారి పథకం ప్రకారం రామన్న చెఱువులో నిర్మించాలను కొంటున్న రిజర్వాయరు, చెఱువు పూర్తిగా నిండితే క్రుంగిపోవడం ఖాయం అంతేగాదు వేసవి కాలములో చెఱువులో నీరు నిల్వచేసి ఉంచినట్లయితే సమీప గ్రామమైన ఉలవపాళ్ళ రైతాంగమునకు చెందిన పల్లపుభూములు మొత్తం సర్వనాశనం కాక తప్పదు తమకుతరాగల ప్రమాదమును గుర్తించిన రైతాంగం అప్పుడే ఆందోళన లేవనెత్తి నిరసనలను ప్రకటిస్తున్నాయి ప్రతి సంవత్సరం చెల్లించాల్సిన పన్నులలో కొన్ని వేల రూపాయలలోను, మరమ్మతులకు క్రింద మరికొన్ని వేల రూపాయలను పథకం ప్రకారం యేటా దుబారా చేయాల్సియుంటుంది దండుగమారి యీ పథకాన్ని అమలుపరచి డబ్బు దుబారాపరిచేకన్నా యీ క్రింది సూచనలుగల పథకాన్ని అమలుపరిస్తే కొద్దిపాటి ఖర్చుతో ఇటు చుట్టుప్రక్కనగల గ్రామస్థులు, అటు రైల్వేవారు నిస్సందేహముగా ప్రయోజనం పొందగలరు,

1 ప్రస్తుతము బిట్రగుంటలో రైల్వేవారు నిర్మించియున్న బావులకు పడమరగా బోగోలుచెరువు వుంన్నది ఈ చెరువులో నీరు పుష్కలంగా వున్నన్నిరోజులు నీటికొరత యుండదు అందుచేత రైల్వేవారు ఆంధ్ర ప్రభుత్వంపై ఒత్తిడితెచ్చి దగదత్తిలాఖలను 6 మైళ్ళ పొడవు, 10 అడుగుల వెడల్పున పెంచి, బోగోలుచెరువులోనికి కలుపవలయును కాలువత్రవ్వుటద్వారా బోగోలు, ఉప్పరపాలెం, కంద్రిగ, కాసులపరం, ఇంకా కొన్నిగ్రామములకు నీటివసతులను కల్పించే అవకాశముంది బోగోలు చెఱువు నీరు మామూలయిన తర్వాత చెఱువు నింపిపెట్టి రైల్వేవారి అధీనములో ఉంచుకొనిన పక్షములో నీటికొరత యుండదు (2) ప్రస్తుత మున్న ట్యాంకుగాక అదనముగా రెండు హైలెవెల్ ట్యాంకులు నిర్మించాలి (3) మరికి నీరు వడపోతగాక, యిప్పుడున్న రిజర్వాయరును లోతుగా త్రవ్వి దానిలోని నీరు తీసుకొంటే, నెలకొకసారి బురా వడపోతట్యాంకును శుభ్రపరచడం తప్పతుంది

ఇట్లు,

వై. సుందరమూర్తి

బిట్రగుంట

(నెల్లూరు జిల్లా)

ఆంధ్ర - ఒరిస్సా సరిహద్దులు

సహకారయా !

భారతదేశమంతా స్వాతంత్ర్య సమరంలో మునిగిఉన్న సమయంలో, సైమన్ కమిషన్‌ను బహిష్కరించిన ఆంధ్రులకు బుద్ధిచెప్పాలని, బ్రిటిషు ప్రభుత్వంలో కుట్రపన్ని, అప్పటి మద్రాసురాష్ట్రంలోఉన్న కోరాపుట్టి గంజాం తెలుగు జిల్లాలను 1936 లో ఒరిస్సాలో చేర్చి ఆంధ్రులు నమ్మిన జమీందారులే ఆంధ్రులకు ద్రోహం చేసిన

ఒరిస్సాకు కటకం తరువాత పెద్ద పట్టణాలు లేకపోవడంచేత తెలుగువారు అధిక సంఖ్యాకులుగా ఉన్న బరంపురం, భద్రపురం పట్టణాలను ఒరిస్సాలో చేర్చుట పర్లాకిమిడి రాజా అంతటివారు కోరేదుగాబట్టి, వారి సంస్థానంలో అర్ధభాగమైనా ఒరిస్సాలో చేర్చకపోతే మర్యాదగా ఉండదుగాబట్టి మూటికి డెబ్బయి మందికైనా తెలుగువారున్న పర్లాకిమిడి సంస్థానాన్ని ఒరిస్సాలో చేర్చుట

1924 లో ఫిలిప్‌డఫ్ కమిటీగాని, 1931 లో అట్లీకమిటీగాని,అప్పటి మద్రాసు భారత ప్రభుత్వముల మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరములు గాని కోరాపుట్టి జిల్లాను ఒరిస్సాలో చేర్చుటకు అంగీకరించి యుండలేదు కాని 1932 లో పీడనల్ కమిటీ మాత్రము ఏ విధంగా నో కోరాపుట్టిజిల్లాను ఒరిస్సాలో చేర్చుటకు అంగీకరిస్తూ తెలుగువారు అత్యధిక సంఖ్యాకులుగా ఉన్న నూజివీడు ప్రాంతాన్నిమాత్రము మద్రాసు రాష్ట్రంలో విడిచిపెట్టమని తీర్పు యిచ్చింది కాని దానిపైజరిగిన ఆందోళన గురించి కోరాపుట్టిజిల్లాను ఒరిస్సాలో చేర్చుటకుసంకల్పించిన బ్రిటిష్ ప్రభుత్వం 17-8 1933 లో శ్వేతపత్రం ప్రకటించింది కాని తరువాత జయపురం రాజా అంగీకరించేదుగాబట్టి జయపురం సంస్థానమంతా ఒరిస్సాలో చేర్చబడింది దీనినిబట్టి కోరాపుట్టి గంజాంజిల్లాలు విపరీతమైన కారణ లక్షణ ఒరిస్సాలో చేర్చబడినట్లు అర్థమవుతుంది ఆకారణంచేతనే ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పుడు ఈ ప్రాంతమంతా తిరిగి ఆంధ్రలో చేర్చగలమని అప్పటి అధికారులంతా వాగ్దానం చేసియున్నారు

కోరాపుట్టి, గంజాం జిల్లాలు కండలకొండ సైళ్ళనదికి కలిగి కోస్తా జిల్లాను ఆక్రమించుకొని ఉన్నాయి కోస్తా జిల్లాలలోని నాదులన్నీ కోరాపుట్టి గంజాం జిల్లాలలో పెనవేసుకొని ఉన్నాయి అందుచేతనే కోస్తాజిల్లాలలో ఆంధ్రప్రభుత్వం ఏ ప్రణాళిక అమలుజరపాలన్నా ఒరిస్సా ప్రభుత్వంతో సంప్రదించాలి కోరాపుట్టి, గంజాం జిల్లాలను దిగమింగిన ఓడ్రులు శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలు సహితం తమకే చెందాలని ప్రచారం ప్రారంభించేరు ఇట్టి పరిస్థితిలో ఫజల్ అలీసంఘం కోరాపుట్టి గంజాం జిల్లాలపై ఆంధ్రులకు గల హక్కులను గుర్తించకపోవడం ఒక విపరీతం

ఆంధ్ర ప్రభుత్వం ఒక్క పర్లాకిమిడి ప్రాంతాన్ని మాత్రమే కోరక్కపోవడం ప్రాంతాన్ని విడదీసిపెట్టడం అన్యాయం ఒక తాలూకాను ఒక రాష్ట్రంనుండి వేరొక రాష్ట్రంలోనికి మార్చడానికి ఆ భాగ మొత్తాలాగాబడు నూటికి డెబ్బయిమంది ఉండాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. ఏనో సంప్రదింపుల ద్వారా ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు సమస్యలను పరిష్కరించడానికి ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయించింది కాని ఇరవై సంవత్సరాల నుండి ఓడ్రులు కోరాపుట్టి గంజాం జిల్లాలలోనికి దిగుమతి అవుతున్నారు కాబట్టి ఇట్టి నిర్ణయాలవల్ల ఆంధ్ర - ఒరిస్సా సరిహద్దు న్యాయంగా ఏర్పడదు

ఇట్లు

బంకుపల్లి వాసుదేవరావు,

బి ఏ విద్యార్థి,

గవర్నమెంటు కాలేజి - శ్రీకాకుళం

ఈ నెల మూడు అఫ్రికా తన్యుడు పక్క బయలుదేరుతున్న బ్రిటిషు కాక్ మరి మార్గరెట్ ప్రయాణం తేనే నాక్ అఫ్రికా ఖండం చుట్టూ తిరిగి కీర్తి కెక్కగలంటుంది

విజయవాడ హార్టికల్చర్

6 8-58 నుండి 11 8-58 వరకు ధరల వివరాలు

వెండి, బంగారం

ఈ వారంలో బంగారం ధర కొద్దిగా పెరిగింది వెండివస్తు యథాతథంగా యున్నది

బియ్యం, ధాన్యం

ఈ వారంలో ధాన్యం ధరలలో పెద్ద వ్యత్యాసం లేకపోయినా బియ్యం ధరలు మరికొంచెం పెరిగాయి. కృష్ణలో తిరిగి వరదలు రావడంతో ధరలు యింకా పెరుగుతాయని భావించబడుతోంది.

అపరాలు,

పెసరపప్పు, నూనెలు మాత్రం కొద్దిగా పెరిగాయి మిగతా అపరాల ధరలలో యేమీ మార్పులేదు. కొబ్బరి కాయలు, పసుపు, పరచులు ధరలు కూడా కొద్దిగా పెరిగాయి గోదావరి వరదలు తగ్గితే తిరిగి కొబ్బరికాయల ధర తగ్గవచ్చునని భావించబడుతోందని

అన్ని ప్రాంతాలనుండి డిమాండు ఉండడంచేత, కోస్తా ప్రాంతాలకంటె దెబ్బతినడంచేత బియ్యం ధరలు పెరగే సూచనలున్నాయి

రేడియో

ఆగస్టు 14 మంగళవారము

విజయవాడ

ఉదయము 7-15 వాద్యసంగీతం; 7 30 మద్రాసు వలె, 8-0 (ఆం॥ వా), 12 30 మా॥ విద్యార్థులకు, 1-0 గీతమంజరి, 1-50 (తె వా), 2-0 సారంగి, 2-10 ఉ॥ విద్యార్థులకు, 2-40 నిలయ విద్వాంసులు, 3-50 ప్రా॥ విద్యార్థులకు - చారిత్రక పుట్టుమలు తుర్గ్ రాజధానిని మార్చుట ప్రసంగము, బృందగానము ఉత్తమ స్త్రీలు సతి ప్రసంగము 5-30 పి ఎస్ లక్ష్మి ప్రయోగిక, 5-45 సంగీత శిక్షణ, 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థులకు, 7-0 (తె వా), 7-15 గ్రామస్థులకు, 7 30 నీలమ్మ కడుంటి పిల్లగాత్రము, 9 0 (ఆం వా), 9-15 సాహిత్యసంధిన - కథానిక; 9 30 అఖిలభారత సంగీత విశేష కార్యక్రమము, 12-0 సమాప్తి

మద్రాసు వి

ఉదయము 7-15 ఉదయగానము 8 0 (ఆం వా), 12 30 మా॥ విద్యార్థులకు, 10- గీతమాలిక, 1-30 (ఆం॥ వా), 1-40 గానమంజరి, 2-0 సంగీత సంగీత్, 2-10 ఉ॥ విద్యార్థులకు, 5-0 మద్రాసు ఎ వలె, 5-50 స్థానిక ప్రకటనలు 6-0 (ఆం వా); 6-15 గ్రామస్థులకు, 7-0 (తె వా), 7-15 గ్రామస్థులకు, 9-0 (ఆం॥ వా); 12-0 సమాప్తి

హైద్రాబాద్

ఉదయము 7-15 కార్యక్రమ వివరణ, 8-0 (ఆం వా), 8-30 కాలిష్టరాన్ తులసీ, 8 45 భజన్, గీత్, 12-30 నిర్వచంగీత్ (మ వా), 1-0 కజాలి, 1-10 గీతమంజరి, 5-30 భజన్, గీత్, 5 40 స్థానిక ప్రకటనలు, 5-45 హిందూస్థానీ సంగీత పాఠం, 6-0 మరాఠీలో కార్యక్రమము 6-30 గ్రామసీమ, 7 0 (తె వా) 7-15 గ్రామసీమ, 7 30 ప్రాదేశిక భాషాపాంతో గారక్ గ్రంథ్, 7-45 అవాజ్ పత్రి మిలా, 7 50 భజన్, గీత్, 8 0 కి పాంత్రి 8-30 ఘజల్ విభాగ్, 8 30 అఖిల భారత సంగీత విశేష కార్యక్రమము, 12 0 సమాప్

'భూగరిష్ఠ పరిమితికి కొంత ఓపికపట్టాలి'

ఆంధ్రగవర్నర్ ప్రసంగంపై చర్చకు ముఖ్యమంత్రి సమాధానం

(విశాలాంధ్ర విలేఖరి)

కర్నూలు, ఆగస్టు 11

ఇతరత్రా ఆదాయం తీసేవారిని వదలిపెట్టి కేవలం భూములుమాత్రమే గరిష్ఠపరిమితి నిర్ణయించే యెడల భూస్వాములకు అన్యాయం జరుగుతుందని ఆంధ్రముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు ఈవేళ శాసనసభలో గవర్నర్ ప్రసంగంపై చర్చకు సమాధానమిస్తూ అన్నారు.

"సల్లపట్టిరాజా - పనూరుడు కాని, కాకుమానుడు కాని ఇంజనీరింగ్, మెడిసిన్ కోర్సులు చదువుతూ కూచుంటే?" అని ఈ సందర్భంలో ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

భూములకు గరిష్ఠ పరిమితి నిర్ణయించి, దానిని చట్టబద్ధం చేయాలనే విషయమై ఆంధ్రప్రదేశ్ అవతరణకంటే ఓపిక పట్టాలన్నారు. హైద్రాబాద్ ప్రభుత్వంకూడ ఈ విషయంలో కొంత అనుకూలం సంపాదిస్తుందనీ, దాన్ని కూడా చర్చలలో తీసుకోవలసి వుంటుందనీ చెప్పారు.

ముఖ్యమంత్రి తన ప్రసంగంలో ఇలా ఇలా చెప్పారు!

ప్రభుత్వ ఆర్థికపరిస్థితి బాగా లేనందువల్లనే రాష్ట్రంలో తగినంత అభివృద్ధి పాంచలేకపోయాం. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని కనుగొనడం కూడా ఇప్పుడు విషయాలు విమర్శించడం న్యాయంకాదు. కేంద్రంనుండి, సంపన్నులనుండి అప్పు ఎందుకు తీసుకోకూడదని కొందరు ప్రశ్నించారు. అప్పులు తెచ్చి పనులు జరుపుకొంటే మన భావితరాలవారిపై విశేషభారం పడుతుంది. ఇప్పుడు పక్షిమూపంలో కొండంతోట్లరూపాయలు చెల్లిస్తున్నాం. మేము నమ్ముకోసం కేంద్రంపై పన్నులు వేస్తున్నాం. కేంద్రం సహకారం లేనిదే మేము ఒక్కఅడుగు కూడ వేయలేం. ఏప్రిల్ 1 నుండి ఇప్పటివరకు ఉద్యోగుల రోజువారీ ఖర్చులకుగాను కొన్నివందల కోట్ల రూపాయలు అప్పు తెచ్చుకొన్నాం. దీనికి మరొక రెండు లక్షల రూపాయలు పక్షి అవుతుంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వ ఆర్థికశాఖ కార్యదర్శి లేఖ వ్రాశారు. ఈ లేఖ ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరంలో 14 కోట్ల రూపాయలు అప్పు తీసుకోవలసి వుంటుందని చెప్పారు.

ముఖ్యమంత్రి తన ప్రసంగంలో ఇలా చెప్పారు!

ప్రభుత్వ ఆర్థికపరిస్థితి బాగా లేనందువల్లనే రాష్ట్రంలో తగినంత అభివృద్ధి పాంచలేకపోయాం. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని కనుగొనడం కూడా ఇప్పుడు విమర్శించడం న్యాయంకాదు. కేంద్రంనుండి, సంపన్నులనుండి అప్పు ఎందుకు తీసుకోకూడదని కొందరు ప్రశ్నించారు. అప్పులు తెచ్చి పనులు జరుపుకొంటే మన భావితరాలవారిపై విశేషభారం పడుతుంది. ఇప్పుడు పక్షిమూపంలో కొండంతోట్లరూపాయలు చెల్లిస్తున్నాం. కేంద్రం సహకారం లేనిదే మేము ఒక్కఅడుగు కూడ వేయలేం. ఏప్రిల్ 1 నుండి ఇప్పటివరకు ఉద్యోగుల రోజువారీ ఖర్చులకుగాను కొన్నివందల కోట్ల రూపాయలు అప్పు తెచ్చుకొన్నాం. దీనికి మరొక రెండు లక్షల రూపాయలు పక్షి అవుతుంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వ ఆర్థికశాఖ కార్యదర్శి లేఖ వ్రాశారు. ఈ లేఖ ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరంలో 14 కోట్ల రూపాయలు అప్పు తీసుకోవలసి వుంటుందని చెప్పారు.

గవర్నర్ ప్రసంగంపై తీర్మానానికి ఆమోదం

కర్నూలు, ఆగస్టు 11

ఆంధ్ర గవర్నరు ప్రసంగానికి అభినందనలు తెలిపే తీర్మానాన్ని ఈవేళ శాసనసభలో ఆమోదించారు.

పరిపాలన సమస్యలకు సంబంధించిన సవరణలన్నీ ఉపసంహరించుకోబడ్డాయి.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ యల్లమందారెడ్డిగారు ఎలిమెంటరీ టీచర్ల తగ్గింపుపట్ల ఆందోళన వెల్లడిస్తూ ప్రతిపాదించిన సవరణ వీగిపోయింది. సవరణకు వ్యతిరేకంగా 119 మంది, అనుకూలంగా 14 మంది ఓటు వేశారు.

అల్లూరు బోర్డు అధ్యక్ష ఎన్నిక

'స్టే ఆర్డర్ ఇచ్చినట్లు అసెంబ్లీలో మంత్రి ప్రకటన

కర్నూలు, ఆగస్టు 11

నెల్లూరుజిల్లా అల్లూరు పంచాయితీబోర్డు అధ్యక్ష ఎన్నికకు 'స్టేఆర్డర్' ఇచ్చారని స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ నాగేశ్వరరావుగారు ఈవేళ శాసనసభలో శ్రీ సర్వేశ్వరయ్యగారడిగిన ప్రశ్నకు జవాబిచ్చారు. గౌరవ సభ్యుని దరఖాస్తుపై ఆదేశంగా చేశారని తెలియజేశారు.

ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు కలుగజేసుకొని ఆ పంచాయితీ విషయం తనకుకూడ కొంత తెలుసు నన్నారు. డిప్యూటీ పంచాయితీ ఆఫీసరు నామినేషన్ల ఉపసంహరణకు అంగీకరించలేదనే ఫిర్యాదులు వచ్చాయన్నారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు ఇందులో 'ఏదినిజం?' అని ప్రశ్నించారు.

దీనికి సరిఅయిన సమాధానం రాలేదు.

(వి వి)

వైద్యకళాశాల స్థాపన సమస్య

ఇంకా పరిశీలనలోనేవుందట

కర్నూలు, ఆగస్టు 11

కర్నూలులో వైద్య కళాశాల స్థాపన ఇంకా కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో వున్నట్లు తమకు సమాచారం అందిందని శ్రీ కళా వెంకట్రావుగారు శ్రీ బానిలాల గోపాలకృష్ణయ్యగారడిగిన ప్రశ్నకు జవాబిచ్చారు.

కేంద్రం తుది నిర్ణయం చేయగానే, ఆ విషయం తెలియజేయ బడుతుందన్నారు. ఈ కళాశాలకు మొత్తం కోటిన్నర రూపాయలు, పాలీ క్లినిక్‌కు ఎనిమిదిలక్షల రూపాయలు ఖర్చు అవుతాయన్నారు.

గుంటూరులో ఈఏడుదనికే విద్యార్థులు కొండవలంబత్సరం కోర్సు ఇస్తున్నప్పుడు చదవడానికి వీలవుతుందన్నారు.

(వి వి)

టీచింగు గ్రాంట్ల విలువుదల

కృష్ణాజిల్లాలో 98 స్కూళ్ళపై ఆక్షేపణలు వచ్చాయట

కర్నూలు, ఆగస్టు 11

కృష్ణాజిల్లాలో 98 ఎయిడెడ్ స్కూళ్ళపై ఆక్షేపణలు వచ్చినందువల్ల టీచింగు గ్రాంట్లు ఇవ్వలేకపోయామని ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు శ్రీ విశ్వేశ్వరరావుగారడిగిన ప్రశ్నకు జవాబిచ్చారు.

మిగతా స్కూళ్ళకైనా గ్రాంట్లు ఇవ్వబడ్డాయా? అని అడుగగా, ఇవ్వడానికి చేశామని ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీ చల్లా సుబ్బరాయుడు చాల ప్రాంతాలలో టీచింగు గ్రాంట్లు స్కూళ్లకు రాలేదని ఆందోళన వెలిబుచ్చుతున్నారు.

ముఖ్యమంత్రి సంకల్పకాలంలో ఇచ్చేది కాబట్టి టీచింగు గ్రాంట్ల చేరుకోవడంలో ఆలస్యం జరుగుతుందన్నారు.

(వి వి)

తెనాలి మునిసిపల్ వైస్ చైర్మన్

సిటిజన్స్ ఫ్రంటు అభ్యర్థి శ్రీ దామర్ల సుబ్బారావు ఎన్నిక

తెనాలి, ఆగస్టు 11

తెనాలి మునిసిపల్ వైస్ చైర్మన్‌గా సిటిజన్స్ ఫ్రంటు అభ్యర్థి శ్రీ దామర్ల సుబ్బారావుగారు ఎన్నికయ్యారు.

నేటి సాయంకాలం రెండు గంటలకు కౌన్సిల్ సమావేశం జరిగింది. శ్రీ నన్నపనేని వెంకట్రావుగారు అధ్యక్షత వహించారు.

శ్రీ దామర్ల సుబ్బారావుగారి పేరును శ్రీ ఎల్ వి నిరతేశ్వరశర్మగారు ప్రతిపాదించారు. శ్రీ పొన్నూరు బాబాదొరరావుగారు బలపరచారు. ఫ్రంటోళ్ల వ్యతిరేకంగా శ్రీ సూర్యదేవర లక్ష్మీనారాయణగారి పేరును శ్రీ దొంతిరెడ్డి శారిరెడ్డిగారు ప్రతిపాదించారు. శ్రీ తుంగముంగు రాఘవయ్యగారు బలపరచారు.

శ్రీ దామర్ల సుబ్బారావుగారికి 19 ఓట్లు, శ్రీ సూర్యదేవర లక్ష్మీనారాయణగారికి 11 ఓట్లు వచ్చాయి.

శ్రీ సుబ్బారావుగారు వైస్ చైర్మన్‌గా ఎన్నికైనట్లు అధ్యక్షులు ప్రకటించారు.

(వి వి)

సంయుక్త మహారాష్ట్ర సమితి భవిష్యత్తు కార్యక్రమం

బొంబాయిలో 18, 19 తేదీల్లో సమావేశం

పూనా, ఆగస్టు 10

మహారాష్ట్ర, గుజరాత్ ప్రజలపై ద్విభాషారాష్ట్రాన్ని ప్రభుత్వం రుద్దిన ఫలితంగా ఏర్పడిన పరిస్థితులనుగురించి చర్చించేందుకుగాను సంయుక్త మహారాష్ట్రసమితి కార్యకర్త అత్యవసర సమావేశం బొంబాయిలో ఆగస్టు 18, 19 తేదీలలో జరుగుతుందని సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ యస్ బ్రహ్మణ్ తోడి నేడు ప్రకటించారు.

బొంబాయిలోనూడిన సంయుక్త మహారాష్ట్ర పాలనపరిషత్ కూడ బొంబాయిలో ప్రారంభించిన సత్యాగ్రహాన్ని "శాసనసభకి ప్రాతినిధ్యం వహించే పార్లమెంటు" తీసుకొన్న నిర్ణయంపట్ల, బొంబాయి కాంగ్రెస్ కమిటీ నాయకులు అసంతృప్తి వ్యక్తంచేశారనీ, ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం అన్న విషయాన్ని ఈ సమావేశంలో ప్రధానంగా చర్చిస్తారు. సమితి కార్యనిర్వాహక సంఘం ఇకముందు ఎలా వుండాలన్న విషయాన్ని గురించికూడా చర్చిస్తారు.

మహారాష్ట్ర, గుజరాత్ ప్రజలకు ద్విభాషారాష్ట్రాలను రద్దుచేయడమే ఉభయ ప్రజల తరఫున ఉద్యమిస్తామని కొనసాగించడం అవసరమని కొందరు సభ్యులు సూచించుకున్నారు.

భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్ణయించుకోనుంది సమితి శేషంలోని ప్రముఖ కాంగ్రెసు నాయకుల సలహాలను తీసుకొనవలసిందని తెలుస్తోంది.

ప్రభుత్వం నిర్ణయించిన ద్విభాషారాష్ట్రంపట్ల తమ తీవ్ర వ్యతిరేకతను వెల్లడించుకుంటూ సమితి పూనా శాఖ ఇప్పటికప్పుడే ఒక తీర్మానాన్ని చేసింది. బొంబాయి, బెల్గాం, కార్వార్‌లలో కూడిన సంయుక్త మహారాష్ట్రం కావాలని ఆ తీర్మానంలో పునరుద్ఘాటించింది.

గుజరాత్‌పై పోలీసు కాల్పులను ఖండిస్తూ సోదర గుజరాతీ ప్రజలతో కలసి ఉద్యమాలకూ భాషారాష్ట్రాలకు సాధించుకొనేందుకు శాంతియుత, ప్రజాతంత్ర పద్ధతుల ద్వారా ఉమ్మడి పోరాటాన్ని కొనసాగించవలసిన అవసరం గలదని కూడ ఆ తీర్మానంలో పేర్కొనబడింది.

గుజరాత్ వివిధప్రాంతాల్లో శనివారంనాటి ఘటనలు

(1 వ పేజీ తరువాయి)

బరోడాలో కర్ఫ్యూ ఉత్తర్వులను అధికారులు ప్రకటించారు. కాని విద్యార్థులు ఉత్తర్వులను ధిక్కరించి ద్విభాషారాష్ట్ర నిర్ణయాన్ని ఉపసంహరించుకొని మహా గుజరాత్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ నినాదాలతో ప్రదర్శనలు జరిపారు.

పదిహేనుకు పైగా విద్యార్థులు నేటికి మూడు రోజులుగా సమ్మెచేసి ప్రదర్శనలు జరుపుతున్నారు.

మధ్యాహ్న సమయానికి చాల చోట్ల ప్రజలు కాళ్ళు రువ్వారన్న వార్తలు వచ్చాయి.

మునిసిపల్ దీపపు స్థంభాలను, టెలిగ్రాఫ్ స్థంభాలను జనసమూహం పడగొట్టింది. అనేకచోట్ల రోడ్లపై బారికేడ్లను నిర్మించారు. ప్రతాప్‌నగర్, మూలాలీపోల్, గాంధీ గేట్ ప్రాంతాల్లో టెలిఫోను తీగలను ప్రదర్శకులు త్రెంచివేశారు.

ప్రతాపనగర్ ప్రాంతంలో నిరాహారదీక్షలు మూడు రోజులు ధ్వంసం చేయబడింది.

కర్ఫ్యూ ఉత్తర్వులను ధిక్కరించి వెయ్యిమంది ప్రజలు కాంగ్రెసు భవనంముందు నినాదాలతో ప్రదర్శనలు జరిపారు. కాంగ్రెసు వాదులు తమ పదవులకు రాజీనామా నిచ్చి, మహా గుజరాత్ ఉద్యమంలో చేరాలని విజ్ఞప్తి చేశారు.

వాడీవద్ది

వాడీ పోలీసు గేటు వద్ద సుమారుడిన అయిదువేల ప్రజలను చెదరగొట్టేందుకు పోలీసులు అరుసార్లు గాలిలోకి తుపాకులు కాల్చారు. అంతకుముందు లాఠీ ప్రయోగం చేసినా ప్రజలు అక్కడనుండి కదలలేదు. రాళ్ళు దెబ్బలకు నలుగురు పోలీసులు గాయపడ్డారు. అందులో ఒకరిని ఆసుపత్రిలో చేర్చారు.

రాత్రి 11 గంటలకల్లా పోలీసులు 50 మందిని అరెస్టుచేశారు.

అర్ధరాత్రి సమయానికల్లా పట్టణంలో కొంత శాంతిఏర్పడింది. సోమవారం ఉదయము కరణం కర్ఫ్యూ ఉత్తర్వులను పొడిగించారు.

సూరత్‌లో

ఈవేళ మధ్యాహ్నం నుండి సూరత్ పట్టణంలో ఎల్లాంటి సంఘటనలూ జరుగలేదు.

ఉదయాన విద్యార్థులపల్లి అనేక దుకాణాలను మూసివేయించారు. కాని సాయంత్రానికి మళ్లీ దుకాణాలను తెరచారు. మధ్యాహ్నంవరకూ నిరాటంకంగావున్న ప్రధానవీధి సాయంత్రానికి మళ్లీ జనంతో నిండి వుంది.

విద్యార్థులు నేడు కూడా సమ్మె చేసి నల్ల బ్యాడ్జీలను ధరించి వూరేగారు. విద్యార్థులు పల్లెటి ప్రాంతాలకువెళ్ళి మహాగుజరాత్ ప్రచారాన్ని కొనసాగించాలని నిశ్చయించుకొన్నట్లు తెలుస్తోంది.

కైరాలో

కైరా పట్టణంలో జనసమూహం స్థానిక పోస్టాఫీసుపై దాడిచేసి అనేక వైశ్యుల ధ్వంసం చేశారు. బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి బొమ్మలను కైరా, వాడియాడ్‌లో కూడా ప్రజలు బహిరంగంగా తగులబెట్టారు.

జూనాగాడ్‌లో

మహాగుజరాత్‌కోసం అహమ్మదాబాద్‌లో జరిగినప్రదర్శనల సందర్భంలో పోలీసుల కాల్పుల ఫలితంగా మరణించిన విద్యార్థులపట్ల సానుభూతి పూర్వకంగా జూనాగాడ్‌లోని విద్యార్థులకూ నేడు సమ్మె చేశారు.

నిన్న సాయంత్రం విద్యార్థిసంఘం ఆధ్వర్యాన జరిగిన బహిరంగసభలో అహమ్మదాబాద్‌లో జరిగిన పోలీసు కాల్పులను ఖండిస్తూ ఒక తీర్మానం చేశారు.

ఈవేళ ఉదయం విద్యార్థులు నినాదాలతో పట్టణవీధుల్లో ప్రదర్శనలు జరిపారు.

సూయజ్ సమస్య

[1 వ పేజీ తరువాయి]

అని హంగరీ తెలిపింది.

సూయెజ్‌ను జాతీయం చేయడంలో ఈజిప్టు అంతర్జాతీయ చట్టాలను తేనిసీ అతిక్రమించలేదు అన్నారు.

అంతరంగిక విషయం

లిబియా ప్రధాని ప్రకటన

ఇస్తాంబుల్, ఆగస్టు 9

సూయజ్ కాలువను జాతీయం చేయడం అనేది ఈజిప్టు అంతరంగిక సమస్య అని, దానిని కాదనే హక్కు ఎవరికీ లేదని లిబియా ప్రధాని ముస్తాఫా బెన్ హలీమ్ ఇక్కడ అన్నారు.

లిబియారాజు ఇద్రిస్‌తో కలిసి ప్రధాని టర్కీపర్యటనకు వచ్చారు. ఆయన పత్రికావిలేఖరులతో ప్రసంగిస్తూ బాగ్దాద్‌సందిలో లిబియా చేరక అవకాశాలు ఇప్పట్లో లేవన్నారు.

అఖిల అరబ్బుదేశాల రక్షణఒడంబడికకు జరుగుతే దానిలో చేరుతామని కూడా ఆయన అన్నారు.

ఈజిప్టుతో చైనా వ్యాపారం ఆగదు

హాంకాంగ్, ఆగస్టు 11

ఈజిప్టు తాలూకు స్టెర్లింగు నిలవలను బ్రిటన్ విడుదలచేయడానికి నిర్ణయించినా చైనా ఈజిప్టుకు సంకటకాల సరుకులను ఎగుమతి చేస్తుందని నవచైనా వార్తాసంస్థ ప్రకటిస్తూంది.

ఇదివరకు చేసుకొన్న ఒప్పందాలకోసారి కొత్త వ్యాపార ఒప్పందాలు చేసుకోడానికి కూడా చైనా ఈజిప్టుల మధ్య చర్చలు జరుగుతున్నాయని ఆ ప్రకటన తెలుపుతూంది.

1955 ఆగస్టులో జరిగిన ఈజిప్టు, చైనా వ్యాపార ఒడంబడిక ప్రకారం పరుత్తుల ఖరీదు పౌనుల రూపంలో

కర్ఫ్యూ సడలింపు

(1 వ పేజీ తరువాయి)

క్రమం ఆరు గంటలవరకూ పడగించారు.

నగరంలో మామూలు పరిస్థితులు ఏర్పడుతున్నాయని జిల్లా పోలీసు సూపరింటెండెంటు ఈవేళ 11 గంటల సమయంలో పత్రికలవారితో అన్నారు.

ఈవేళ ఉదయం కొత్తి మిల్లులన్నీ పని ప్రారంభించాయి. మునిసిపల్ బస్సులు చాల రోడ్లలో తిరగడం ప్రారంభించాయి.

కాని 11 గంటల సమయంలో అక్కడక్కడ ప్రజలు గుమిగూడి మహాగుజరాత్ నినాదాలిచ్చినట్లు వార్తలు వచ్చాయి. పోలీసులు వారిని చెదరగొట్టారు.

కాయపూర్, కరీంనగర్ జిల్లాలు ప్రాంతాల్లో యువకులు అల్లరి చేశారు. మూసివేసిన దుకాణాలు తెరిచారు. ఈ ప్రాంతాల్లో ప్రదర్శనలు పోలీసులపై రాళ్ళు రువ్వారనే వార్తలు అందాయి.

పరిస్థితి మరల విషమించకుండా జాగ్రత్త తీసుకోవడంకు ఉన్న పోలీసు అధికారులు ఆ ప్రాంతాలకు వెనువెంటనే వెళ్లారు.

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎన్ గోపాలన్, ప్రజాసోషలిస్టు నాయకుడు శ్రీ హెచ్ వి కామత్‌గార్లు, బొంబాయి శాసనసభ్యుడైన జార్జిఫర్ అనుల్ దేశాయి, స్థానిక ప్రజా సోషలిస్టు నాయకులతో కలసి కర్ణాటక ప్రాంతాలను వెళ్లి చూచివచ్చారు.

పూనాలో ప్రాంతంలో వున్న బొంబాయి విద్యాశాఖ ఉపమంత్రిగారి కుమారి ఇందుమతిసేట్ యింటిపద్ద ప్రజలు విపరీతంగా గుమిగూడి ద్విభాషారాష్ట్రి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ఆమె తన తండ్రివద్దకి రాజీనామా యివ్వాలని ప్రజలు డిమాండ్ చేశారు.

అక్కడ పోలీసుశాఖవారు ఆ యింటి చుట్టు ముందుకు వెళ్ళడానికి ప్రజలు ప్రయత్నించారు. కాని పోలీసులు వచ్చి ప్రజలను చెదరగొట్టారు.

ఈ సంఘటన అనంతరం ఆమె యింటిముందు బారికేడులు పెట్టారు.

కాలాపూర్ ప్రాంతంలో రెండు చోట్ల ప్రజలు టెలిఫోను తీగలను త్రెంచివేసినట్లు తెలుస్తోంది. మరో మూడుచోట్ల కాపలా పోలీసులపై రాళ్ళు రువ్వారని చెప్పబడుతున్నది.

భావనగర్‌లో

భావనగర్‌లో నిన్న మూడో రోజున కూడా పూర్తిగా హర్తాలు జరిగింది.

స్థానిక కమ్యూనిస్టు, ప్రజా సోషలిస్టు పార్టీల ఆధ్వర్యాన పదివేల ప్రజలతో గొప్ప బహిరంగసభ జరిగింది.

రెండువేల విద్యార్థులు నగర వీధుల్లో ప్రదర్శనలు జరిపారు.

ద్విభాషారాష్ట్రి నిర్ణయానికి తమ అసమ్మతిని తెలుపుతూ భావనగర్‌లో సౌరాష్ట్రి వాణిజ్య మండలి ఒక తీర్మానం చేసింది.

కమ్యూనిస్టు, ప్ర. సో. పార్టీల సంయుక్తసభ

బొంబాయి ద్విభాషారాష్ట్రి నిర్ణయానికి తీవ్ర అసమ్మతి

రాజకోట, ఆగస్టు 10

నిన్న రాజకోటలో కమ్యూనిస్టు, ప్రజాసోషలిస్టు పార్టీల సంయుక్త యాజమాన్యాన బహిరంగసభ జరిగింది. బొంబాయి ద్విభాషారాష్ట్రి నిర్ణయంపట్ల తీవ్ర అసమ్మతి తెలియజేస్తూ ఒక తీర్మానం చేశారు. ఈ నిర్ణయం సౌరాష్ట్రి, గుజరాత్ ప్రజాస్వామిక వ్యతిరేకమన్నారు.

విద్యార్థులు, తదితరులపై అధికారుల దమనకాండ నిలిపివేయాలని ఖండించారు. అహమ్మదాబాద్ కాల్పులలో ప్రాణాలు కోల్పోయిన వారికి కోటాన్లు అర్పించారు. మహా గుజరాత్‌కోసం జరుగు పోరాటాలు వ్యర్థం కాబోవన్నారు. పోలీసు కాల్పులపై నిష్పక్షపాత విచారణ జరపాలని కోరారు.

సౌరాష్ట్రి కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ వజుభాయి ముల్క సభకు అధ్యక్షత వహించారు. ఈవేళ హర్తాళ్ జరపకపోవడం ప్రముఖ సంస్థలవారి కందరికీ విజ్ఞప్తి చేశారు.

ప్రదర్శనలు, బహిరంగ సభల కార్యక్రమం కూడ ఈ సభలో ప్రకటించబడింది.

రాజకోట సభకు పోలీసు కమిషనర్ అనుమతి నిచ్చిన ప్రజాసోషలిస్టు పార్టీ నాయకులు శ్రీ మోహన్ బి కామత్‌గార్లు, బొంబాయి శాసనసభ్యుడైన జార్జిఫర్ అనుల్ దేశాయి, స్థానిక ప్రజా సోషలిస్టు నాయకులతో కలసి కర్ణాటక ప్రాంతాలను వెళ్లి చూచివచ్చారు.

శ్రీ పి బసిరెడ్డి (కాం) తుంగభద్ర ఎగువకాల్వ గురించి సైతం ప్రభుత్వంతో ఆంధ్ర ప్రభుత్వం ఒప్పందానికి రావడం హర్షణీయమన్నారు. రాయలసీమకరువుప్రాంతాలకు నీరు చేరుస్తే ఈ కాలువ నిర్మాణం త్వరలో ప్రారంభం అవుతుందని ఆశిస్తామన్నారు.

శ్రీ చల్లా సుబ్బరాయుడు (కాం) మాట్లాడుతూ, తుంగభద్ర ఎగువ కాల్వపై ఆంధ్ర - మైసూరు ఒప్పందం ఆంధ్రరాష్ట్రానికి అన్యాయం చేస్తున్నదన్నారు. తుంగభద్ర నీటిలో మూడో 65 శాతం కాటాలే ఆంధ్ర ప్రభుత్వం అంగీకరించడంవల్ల, ఆయకట్టునుంచి అనేక ప్రాంతాలను ప్రభుత్వం తొలగించవలసి వచ్చిందన్నారు.

శ్రీ పిల్లలమర్రి ప్రసంగం

కమ్యూనిస్టుపార్టీ ఉపనాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, తెలంగాణా ప్రాంతాల రక్షణ విస్తరణానికి తమకు అక్షేపణ లేదన్నారు. అయితే, ప్రాంతీయ సంఘానికి, శాసనసభకు సభ్య అభిప్రాయభేదం వచ్చినప్పుడు, గవర్నరుకు అంతిమ నిర్ణయాధికారం ఇవ్వడాన్ని తాను వ్యతిరేకిస్తానన్నారు.

సరిహద్దు సమస్యల పరిష్కారానికి కేంద్రానికి సూచనలను నిర్ణయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరనందుకు తమకు సంతోషమే అన్నారు. అయితే గ్రామాల ప్రాంత పరిధిపై సరిహద్దుల సమస్యను పరిష్కరించాలని మాదిరిగా పోవడం కోసమేనని అన్నారు. జనసంఖ్యలో మెజారిటీ భాష మాట్లాడుతున్నారు అనే ప్రాతిపదికపై గ్రామాలు పరిహద్దులను నిర్ణయించాలన్నారు.

తెలుగును రాజభాషగా చేయాలని శాసనసభ తీర్మానించినప్పటికీ, గవర్నర్ ప్రసంగంలో ఆ విషయమే ప్రస్తావించకపోవడాన్ని శ్రీ పిల్లలమర్రి తీవ్రంగా విమర్శించారు.

భూసంస్కరణల కమిటీ నివేదికను ఖండిస్తూ, దాన్ని ప్రభుత్వం తోసిపుచ్చాలన్నారు. ప్లానింగ్ కమిషన్ సూచించిన మేరకు ప్రభుత్వం భూపరిమితులపై పరిమితులను నిర్ణయించాలన్నారు.

ఆంధ్ర కాంగ్రెస్ అధ్యక్షులతో మహా అధ్యక్షసంఖ్య ఈ విషయం ప్రాధాన్యతను గుర్తిస్తున్న విషయాన్ని ఆయన ప్రభుత్వం దృష్టికి తెచ్చారు.

రాష్ట్రపతి ప్రణాళిక ప్లానింగ్ కమిషన్ 118కోట్లుమాత్రమే కేటాయించడం చాలదని, శ్రీ వెంకటేశ్వర్లుగారన్నారు. పాగాన ఎస్సయిజ్ సుంకంలో అధికభాగం ఈ రాష్ట్రానుంచే వసూలవుతున్నందున, అందులో ఇప్పటికన్నా పెద్దభాగాన్ని కేంద్రమంచి కోరాలన్నారు.

ప్రభుత్వం తన ఆర్థికపరిస్థితిని బాగుపర్చుకోడానికి ఉప్పు, పొగాకు, అగ్గిపెట్టెలు, గనులు, ఖనిజాలపై పన్నులు వేయడానికి అవకాశం వుందన్నారు. రాయలసీమకరువుప్రాంతాలకు నీరు చేరుస్తే ఈ కాలువ నిర్మాణం త్వరలో ప్రారంభం అవుతుందని ఆశిస్తామన్నారు.

శ్రీ చల్లా సుబ్బరాయుడు (కాం) మాట్లాడుతూ, తుంగభద్ర ఎగువ కాల్వపై ఆంధ్ర - మైసూరు ఒప్పందం ఆంధ్రరాష్ట్రానికి అన్యాయం చేస్తున్నదన్నారు. తుంగభద్ర నీటిలో మూడో 65 శాతం కాటాలే ఆంధ్ర ప్రభుత్వం అంగీకరించడంవల్ల, ఆయకట్టునుంచి అనేక ప్రాంతాలను ప్రభుత్వం తొలగించవలసి వచ్చిందన్నారు.

శ్రీ పిల్లలమర్రి ప్రసంగం

కమ్యూనిస్టుపార్టీ ఉపనాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, తెలంగాణా ప్రాంతాల రక్షణ విస్తరణానికి తమకు అక్షేపణ లేదన్నారు. అయితే, ప్రాంతీయ సంఘానికి, శాసనసభకు సభ్య అభిప్రాయభేదం వచ్చినప్పుడు, గవర్నరుకు అంతిమ నిర్ణయాధికారం ఇవ్వడాన్ని తాను వ్యతిరేకిస్తానన్నారు.

సరిహద్దు సమస్యల పరిష్కారానికి కేంద్రానికి సూచనలను నిర్ణయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరనందుకు తమకు సంతోషమే అన్నారు. అయితే గ్రామాల ప్రాంత పరిధిపై సరిహద్దుల సమస్యను పరిష్కరించాలని మాదిరిగా పోవడం కోసమేనని అన్నారు. జనసంఖ్యలో మెజారిటీ భాష మాట్లాడుతున్నారు అనే ప్రాతిపదికపై గ్రామాలు పరిహద్దులను నిర్ణయించాలన్నారు.

తెలుగును రాజభాషగా చేయాలని శాసనసభ తీవ్రతీర్మానం చేసినప్పటికీ, గవర్నర్ ప్రసంగంలో ఆ విషయమే ప్రస్తావించకపోవడాన్ని శ్రీ పిల్లలమర్రి తీవ్రంగా విమర్శించారు.

భూసంస్కరణల కమిటీ నివేదికను ఖండిస్తూ, దాన్ని ప్రభుత్వం తోసిపుచ్చాలన్నారు. ప్లానింగ్ కమిషన్ సూచించిన మేరకు ప్రభుత్వం భూపరిమితులపై పరిమితులను నిర్ణయించాలన్నారు.

ఆంధ్ర కాంగ్రెస్ అధ్యక్షులతో మహా అధ్యక్షసంఖ్య ఈ విషయం ప్రాధాన్యతను గుర్తిస్తున్న విషయాన్ని ఆయన ప్రభుత్వం దృష్టికి తెచ్చారు.

రాష్ట్రపతి ప్రణాళిక ప్లానింగ్ కమిషన్ 118కోట్లుమాత్రమే కేటాయించడం చాలదని, శ్రీ వెంకటేశ్వర్లుగారన్నారు. పాగాన ఎస్సయిజ్ సుంకంలో అధికభాగం ఈ రాష్ట్రం నుంచే వసూలవుతున్నందున, అందులో ఇప్పటికన్నా పెద్దభాగాన్ని కేంద్రమంచి కోరాలన్నారు.

ప్రభుత్వం తన ఆర్థికపరిస్థితిని బాగుపర్చుకోడానికి ఉప్పు, పొగాకు, అగ్గిపెట్టెలు, గనులు, ఖనిజాలపై పన్నులు వేయడానికి అవకాశం వుందన్నారు. రాయలసీమకరువుప్రాంతాలకు నీరు చేరుస్తే ఈ కాలువ నిర్మాణం త్వరలో ప్రారంభం అవుతుందని ఆశిస్తామన్నారు.

శ్రీ చల్లా సుబ్బరాయుడు (కాం) మాట్లాడుతూ, తుంగభద్ర ఎగువ కాల్వపై ఆంధ్ర - మైసూరు ఒప్పందం ఆంధ్రరాష్ట్రానికి అన్యాయం చేస్తున్నదన్నారు. తుంగభద్ర నీటిలో మూడో 65 శాతం కాటాలే ఆంధ్ర ప్రభుత్వం అంగీకరించడంవల్ల, ఆయకట్టునుంచి అనేక ప్రాంతాలను ప్రభుత్వం తొలగించవలసి వచ్చిందన్నారు.

గవర్నర్ ప్రసంగంపై శాసనసభ చర్చలు

[1 వ పేజీ తరువాయి]

శ్రీ ఆర్ జగన్నాథం (కాం) విశాఖపట్నంలో ఇరిగేషన్ పనులకు, కోడ్ల నిర్మాణానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. శ్రీ జి వెంకటరమణప్పగారు, అనంతపురంజిల్లాలో చెరువులను సరిగా పూడ్చాలని, కొత్త తన్నుబాటికి త్వరగా మరమ్మతులు చేయించాలని అన్నారు.

శ్రీ యస్ గోవిందరాజులు (కాం) నాగార్జునసాగర్ కుడికాల్వ స్వయాధీనాన్ని సంపూర్తి తగ్గించారన్నారు.

శ్రీ వి రామిరెడ్డి (కమ్యూనిస్టు), భూగర్భ సొరంగాలను నిషేధిస్తూ ప్రభుత్వం తెచ్చిన చిల్లర దేశాభ్యాలుగా అభివృద్ధి కాదని, కనీసం కనీసం కాకపోవడం కొస్తుందన్నారు.

శ్రీ ఈ నాగయ్య (కాంగ్రెసు) జిల్లాబోర్డుల నిర్వహణకు కేటాయించిన పనుల్లో రూపాయలను పెంచాలన్నారు.

శ్రీ వి రత్నసభాపతి (సోష) మాట్లాడుతూ, అధిక సంఖ్యలోవున్న వ్యవసాయకూలీల సమస్యను గవర్నర్ తన ప్రసంగంలో ప్రస్తావించక పోవడం గోచరించిందన్నారు.

శ్రీ పి వెంకటరెడ్డి (కాం) తుంగభద్ర ఎగువకాల్వ గురించి సైత